


నిర్భయమైన వార్తల నిజరూపం


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 6-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 265 రూ॥ 6.00



# సీసగిలాసతో కమలం వికాసమా?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9906658888


## పవన్ వస్తే గాని బీజేపీని గెలిపించుకోలేరా?

## తెలంగాణ బీజేపీలో లీడర్లు లేరా?



- ఏపీ నాయకుడు పవన్ కళ్యాణ్ వస్తే గాని గెలవలేరా?
- తెలంగాణా బీజేపీ నాయకులకు వారి మీద వారికే నమ్మకం లేదా?
- పవన్ కళ్యాణ్ వస్తే తప్ప పార్టీ నిలబడదా?
- పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తే తప్ప ఓట్లు రావా?
- పొరుగు రాష్ట్ర నాయకుడు గెలిపిస్తే గెలిచే వాళ్ళు ప్రజలకు సేవ చేస్తారా?
- ఆంధ్రా నాయకులకు ఇంకా ఊడిగం చేస్తారా?
- మళ్ళీ ఆంధ్ర నాయకులను తెచ్చి తెలంగాణ ను తెర్లు చేస్తారా?
- ఏపీ లో ఒంటరిగా పోటీ చేసి గెలవలేని నాయకుడు పవన్ కళ్యాణ్?
- కూటమి కట్టితే గాని గెలవలేని పవన్ కళ్యాణ్ బీజేపీని గెలిపిస్తాడా?
- మేమిద్దరం చాలు అని ఇద్దరు బీజేపీ నాయకులు మాట్లాడి నాలుగు రోజులు కాలేదు?
- ఎంపీలు అరవింద్, రఘునందన్ రావు ల మాటలు ఒట్టివేనా?
- తెలంగాణ ప్రకటన వచ్చినప్పుడు 11రోజులు అన్నం తినలేదన్న పవన్ తో ప్రచారమా?
- తెలంగాణ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపితే ప్రజలు ఊరుకుంటారా?
- తాజాగా కోనసీమకు తెలంగాణా దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలు మర్చిపోయారా?
- తెలంగాణ ప్రజలు అంత అమాయకులనుకుంటున్నారా?
- పార్లమెంట్ ఎన్నికలలో 8 మంది ఎంపి లను గెలిపించారు?
- ప్రధాని మోడీ పేరు చెప్పితే చాలదా?
- తెలంగాణ బీజేపీ నాయకుల మాటలు తెలంగాణా ప్రజలు నమ్మరా?
- బీజేపీని నమ్మించడానికి పవన్ కళ్యాణ్ రావాలా?
- తెలంగాణ బీజేపీ నేతలంతా అసమర్థులని తిట్టించుకోవాలని ఉందా?
- తెలంగాణ బీజేపీ లో పోరాట యోధులు లేరా?
- ఏపీలో బలం లేని నాయకుడు తెలంగాణకు బలమౌతాడా?

హైదరాబాద్, నేటిధాత్రి:

రాజకీయాలలో అప్పుడప్పుడు కొన్ని విచిత్రమైన వార్తలు వినాల్సి వస్తుంది. ఆ వార్తలు విని తేరుకోవడానికి కూడా కొంత సమయం పడుతుంది. అంతలా ఆశ్యర్యపోయే వార్తలు మోసుకురావడం రాజకీయ పార్టీలకే చెల్లుతుంది. అందులో తాజాగా వార్త. తెలంగాణలో బిజేపి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఏపి డిప్యూటీ సిఎం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం? అవాక్కయ్యారా! కాని ఇది నిజం. మారి హైకమాండ్ నుంచి వచ్చిన ఆదేశమా? లేక తెలగాణ రాష్ట్ర బిజేపి నాయకులు తీసుకున్న నిర్ణయమో గాని, ఆ వార్త నిజం. తెలంగాణ బిజేపి నాయకులు చెప్పిన మాట వాస్తవం. తెలంగాణ రాజకీయాలల్లో కమలం వికసించాలంటే సీసగిలాసతోనే సాధ్యమౌతుందని నాయకులు నమ్ముతున్నట్లున్నారు. అందుకే పవన్ కల్యాణ్‌ను రంగంలోకి దింపాలనుకుంటున్నారు. అప్పుడే తెలంగాణ ప్రజల్లో ఆలోచనలు మొదలయ్యాయి. గత పార్లమెంటు ఎన్నికల్లో 8 మంది ఎంపిలను గెల్చుకున్న పార్టీ బిజేపి. అప్పుడు ఏ జాతీయ నాయకుడు వచ్చి ప్రచారం చేసిందిలేదు. ఒక్క ప్రధాని మోడీ బొమ్మ సరిపోయింది. ప్రధాని మోడీని మూడోసారి పదవిలో కూర్చోబెట్టాలి. ఈసారి నాలుగువందల సీట్లు బిజేపికి రావాలి అనే నినాదం బలంగా పనిచేసింది. తెలంగాణలో బిజేపి ఎనమిది మంది ఎంపిలను గెల్చుకున్నది. ఒక వేళ బిజేపి పార్టీ నాయకులను చూసి గెలిపించారనుకున్నా ఒక అర్ధముంది. కాని మున్సిపల్ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం ఏమిటి? అనే ప్రశ్న మొదలైంది. తెలంగానలో బిజేపిని నడిపించే నాయకుడే లేడా? తెలంగాణలో బిజేపికి ఓట్లు వేయించే శక్తి వున్న నాయకులే లేరా? ఎనమిది మంది ఎంపిలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంఎల్‌సిలు బలం సరిపోదా? వారికి ఏపి డిప్యూటీ సిఎం. పవన్ వచ్చి ప్రచారం చేస్తే గాని మున్సిపాలిటీలు గెల్చుకోలేరా? ఏపిలో బిజేపితో కలిస్తే తప్ప గెలుపు ముఖం చూడని పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో బిజేపికి హీరోను చేస్తారా? పవన్ లేకపోతే బిజేపి గెలవలేదన్న మాటలకు ఊతం కల్పిస్తారా? తెలంగాణ వస్తే 11 రోజులు ఉపవాసమున్నాను. అన్నం తినాలనిపించలేదు. అని అనేక వేధికల మీద తెలంగాణ మీద తన అక్కసును వెల్లగక్కిన పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయిస్తే మున్సిపాలిటీలు గెలుస్తారా? తాజాగా కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాన్‌ను తెచ్చి ప్రచారం సాగిస్తారా? పవన్ వస్తే జనం వస్తారేమో కాని, ఓట్లు పడతాయా? ఏపి రాజకీయాల్లో ఒంటరిగా పోటీ చేసి గెలవలేని నాయకుడు పవన్ కళ్యాణ్. 2019లో జనసేన ఒంటరిగా పోటీ చేస్తే ఒక్క సీటు గెల్చుకున్న పార్టీ. ఆ పార్టీ అదినేతగా పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేస్తే కనీసం ఒక్క చోట కూడా గెలవలేదు. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జత కడితే తప్ప స్వయంగా పవనే గెలవలేదు. ఆ ఎన్నికల్లో ఇరవై సీట్లు ఇస్తే తీసుకున్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో బిజేపిని గట్టెక్కిస్తారా? తెలంగాణలో అనేక ఎన్నికల్లో విజయాలు సాదించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీని గెలిపించే శక్తి లేదని ఒప్పుకున్నట్లేనా? గతంలో బిజేపి అధ్యక్షుడుగా పనిచేసి, పార్టీకి ఊపు తెచ్చిన నాయకుడుగా కీర్తింపబడిన మరో కేంద్ర మంత్రి బండిసంజయ్ వల్ల కూడా కాదని తేల్చుకున్నారా? పవన్ వస్తే గాని నాలుగు సీట్లు సంపాదించుకోలేమని నిర్ణయం తీసుకున్నారా? ఓ వైపు తెలంగాణలో బిజేపిని గెలిపించుకోవాలని కొన్ని లక్షల మంది ప్రజలు కోరుకుంటున్నారు. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లు గెలిపించారు. అయినా ప్రజల మనోగతం బిజేపి నాయకులకు అర్దం కావడం లేదా? తెలంగాణ ఉద్య మకారులైన మల్కాజిగిరి ఎం.పి. మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను తక్కువగా చూస్తున్నట్లేనా? మెదక్ ఎంపి. రఘునందన్‌రావులు కూడా పార్టీని గెలిపించలేరని నిర్ణయానికి వచ్చారా? ఆంధ్రా నాయకులకు ఇంకా ఊడిగం చేయడానికే బిజేపి రాష్ట్ర నాయకత్వం నిర్ణయించుకున్నదా? ఇదిలా వుంటే ఇటీవల మున్సిపల్ ఎన్నికల ప్రచారం విషయంలో బిజేపి నాయకుల సమావేశం జరిగింది. ఆ సమావేశానికి హజరైన ఎంపిలు ధర్మపురి అరవింద్, రఘునందర్ రావులు ఆ సమావేశ వివరాలకన్నా, ఈ ఇద్దరు చేసిన కామెంట్లే ఎక్కువ జనంలోకి వెళ్లాయి. రకరకాల చర్చలకు దారి తీశాయి. అసలు బిజేపి పార్టీ సమావేశంలో ఏం జరిగింది అన్నదానిపై ఎవరూ దృష్టిపెట్టలేదు. ఆ సమావేశంలో ఏమైందన్న వార్తలు పెద్దగా ప్రజల్లోకి వె ళ్లలేదు. మీడియాలో కూడా అది వార్తకాలేదు. కాని ఇద్దరు ఎంపిలు చేసినవ్యాఖ్యలు మాత్రమే పెద్ద రచ్చకు దారి తీశాయి. వాళ్లు నిజంగానే మేమిద్దరం కలిస్తే తెలంగాణలో బిజేపి ఓ రేంజ్‌లో వుంటుందని అన్నారా? లేక మీడియా అడిగింది కదా? అని చెప్పారా? అనేది వాళ్లిద్దరే చెప్పాలి. కాని చెప్పరు. ఓ మాట వదిలేస్తారు. సమాజానికి నాయకులు సవాలు విసురుతారు. ఈ అంశం కొంత కాలం సమాజంలో నానుతుంది. నాయకుల్లో కూడా చర్చకు దారి తీస్తుంది. దానికి ఇక హద్దూ బద్దూ వుండనంత దూరం వెళ్తుంది. అవసరమైతే నాయకుల మధ్య అగాదాలకు దారి తీస్తుంది. ఆఖరుకు విషయం తేలుతుంది? ఇలాంటివి ప్రతిసారి వస్తూనే వుంటాయి. పోతూనే వుంటాయి. అయినా రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు కొత్తగానే వుంటాయి. నాయకుల మధ్య రాజకీయాలకు వేదికలైతుంటాయి? ఈ ఇ ద్దరు చేసిన వ్యాఖ్యలపై మీడియా కనిపించిన ప్రతి నాయకుడిని ప్రశ్నిస్తూనే వుంటాయి. ఎంపిలు రఘునందన్‌రావు, అరవింద్‌లు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసినట్లు? అని ఇతర నాయకులను మీడియా ప్రశ్నిస్తుంది. దానికి ఇతర నాయకులు కూడా నేరుగా సమాదానం చెప్పలేరు. నేను వినలేదని కొందరంటారు? అవునా..ఎప్పుడన్నారు? అని మరికొందరు ఎదరు ప్రశ్నిస్తారు? మంచిదే కదా? అని సర్దుకుపోయినట్లు కొంత మంది సమాదానం చెబుతారు? అందరికీ అన్నీ తెలుసు. కాని ఇలా మీడియాను ముందు రకరకాల వ్యాఖ్యలు చేయడంతో ఆ ఇద్దరి మాటలకు మరింత ప్రాదాన్యత పెరుగుతుంది. ఇప్పుడు ఇదే జరిగింది. సరిగ్గా మున్సిపల్ ఎన్నికల వేళ ఈ వ్యాఖ్యలు చేయడంతో అంతరార్ధమేమిటీ? అనే ప్రశ్నలు బిజేపిలో తలెత్తుతున్నాయి. అంటే మిగతా నాయకులు వున్నా, లేనట్లేనా? వాళ్లు అంత సమర్ధులు కాదా? అని బిజేపి శ్రేణుల్లో, ఆయా నాయకుల అభిమానుల్లో చర్చ మొదలైంది. నిజానికి ఈ ఇద్దరికీ ఎప్పటి నుంచో పార్టీ అధ్యక్షపదవి కావాలని కోరిక వుంది. ఎంపి అరవింద్‌కు ఎంపి అయినప్పటి నుంచి వుంది. రఘునందన్‌రావుకు ఎమ్మెల్యే కాకముందు నుంచే వుంది. ఆ కోరిక తీర్చుకోవాలన్న ఆలోచన ఇద్దరికీ వుంది. బండి సంజయ్ ను పక్కకు తప్పించి, గత ఎన్నికల ముందు అప్పటికే కేంద్ర మంత్రిగా వున్న కిషన్‌రెడ్డికి మరోసారి అధ్యక్షబాధ్యతలు అప్పగించారు. రెండోసారి కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారు. కరీంనగర్ నుంచి రెండోసారి ఎంపిగా గెలిచిన బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి అయ్యారు. అయినా అధ్యక్షపదవి కిషన్‌రెడ్డి వద్దే వుంచారు. ఆరు నెలల క్రితం కొత్త అధ్యక్షుడి ఎంపిక సమయంలో నాకంటే నాకు అని అ ందరూ ముందుకు వచ్చారు. ఆఖరుకు బండి సంజయ్ తనకు మంత్రి పదవి వద్దు. అధ్యక్షపదవే ముద్దు అని కూడా అనుకున్నారు. కాని మళ్లీ ఆయనకు ఇ వ్వలేదు. ఆ సమయంలో అందరూ పోటీ పడ్డారు. మహాబూబ్ నగర్ ఎంపి. డికే. అరుణ కూడా పదవి కోరుకున్నారు. అరవి ంద్, రఘునందన్‌రావులు కూడా మాకేం తక్కువ అన్నారు. ఇక ఈటెల రాజేందర్‌కు పదవి వచ్చినట్లే, బిజేపి అధ్యక్షుడు అయినట్లే, ప్రకటన ఒక్కటే ఆలస్యం అన్నట్లు కొన్ని నెలల పాటు వార్తలు వచ్చాయి. అనూహ్యంగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావుకు అధ్యక్షపదవి దక్కింది. అప్పటి నుంచే పార్టీలో మరింత నిస్తేజం ఏర్పడింది. బండి సంజయ్‌ను పక్కకు తప్పించడంతో ఒక్కసారిగా బిజేపిలో ఊపు చల్లారిపోయింది. అంత వరకు ఇక బిజేపికి ఎదురు లేదు. తిరుగులేదు అనుకుంటున్న తరుణంలో బండిని తప్పించారు. అప్పుడే బిజేపి శ్రేణుల్లో ఆశలు ఆవిరయ్యాయి. అనుకున్నట్లుగానే బిజేపి అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లకు పరిమితమైంది. అంతకు కనీసం 30 సీట్లైనా బిజేపి గెల్చుకుంటుంది అనుకున్నారు. బండి సంజయ్ తెచ్చిన ఊపు పుణ్యమా? అని ఆ ఎనమిది వచ్చాయి. తర్వాత పార్లమెంటు 8 గెలిచారు. మళ్లీ బిజేపిలోఆశలు చిగురించాయి. రామచంద్రరావును అధ్యక్షుడిని చేయడంతో మళ్లీ ఒక్కసారిగా కమలంలో కలకలం రేగింది. ఇప్పుడు ఈ ఇద్దరి వ్యాఖ్యలతో బిజేపిలో కొత్త చర్చ మొదలైంది? పవన్ కళ్యాణ్‌తో తెలంగాణలో ప్రచారం అనేసరికి రచ్చ మొదలైంది? ఇదీ కమలంలో కొనసాగుతున్న కల్లోలం అని చెప్పకతప్పదు.




"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 6-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 265 రూ॥ 6.00




నాలుగు వారాల్లో తెలంగాణకు డీజీపీని

## నియమించండి..

### యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆర్డర్

హైదరాబాద్ , నేటిధాత్రి:
నాలుగు వారాల్లోగా తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ నియామకం పూర్తిచేయాలని యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. డీజీపీ నియామకానికి యూపీఎస్సీ అత్యవసరంగా సిఫార్సులు చేయాల్సిందేనని ఆదేశించింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ (ఇంటర్-సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి యూపీఎస్సీకి అదనంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ ఒక్కటే కాదని, ప్రకాష్ సింగ్ తీర్పును పట్టించుకోకుండా డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. రెగ్యులర్ డీజీపీ స్థానంలో యాక్టింగ్ లేదా అడ్హాక్ డీజీపీలను నియమించే విధానం పెరిగిందని, దాంతో ఆలస్యంవల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యూపీఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపింది.
రాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాష్ సింగ్ కేసులో యూపీఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంత మేరకు సవరించింది.



# రాజకీయాల్లో డబ్బుతో కాదు..
# నమ్మకంతోనే గెలుస్తాం

### మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ దిశానిర్ధేశం

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బీఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు

కరీంనగర్, నేటిధాత్రి:
ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు.

12 లో

## గ్రూప్-1 తీర్పుతో ఊరట

### అభ్యర్థులకు సీఎం అభినందన

హైదరాబాద్, నేటిధాత్రి:
గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి, నేటిధాత్రి:
తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ

12 లో

## కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల

అనంతపురం, నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వ ర్యంలో షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని



ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్..

## నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ , నేటిధాత్రి:
గ్రామాల అభివృద్ధికి కీలకంగా ఉపయోగపడే 15వ ఆర్థిక సంఘం

12 లో

# గజ్వేల్ ఘనత చాటుదాం


# మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం



### మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు పిలుపు

### నువ్వు ముఖ్యమంత్రివా.. వీధి రౌడీవా : హరీష్

### గెలిచే దమ్ము లేకే అభ్యర్థులను ఎత్తుకెళ్తున్నారు






- ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు.
- సద్ది తిన్న రేవు తలవాలి.. మనకు అన్నం పెట్టిన కేసీఆర్‌కి అండగా నిలవాలి.

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ అయితే.. రేవంత్ రెడ్డి బూతు పిత.

- తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్.. బూతుల ప్రధాత రేవంత్ రెడ్డి..
- ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు.. నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివి లేదు.. నువ్వొక చేతగాని దద్దమ్మవు రేవంత్ రెడ్డి
- ఇప్పటికే రెండు రైతుబంధులు ఎగ్గొట్టారు.. ఇది మూడోది.. మొత్తం కలిపి ఒక్కసారే వేయాలి.
- ఎలక్షన్ కోడ్ అడ్డురాదు.. మేమే ఈసీకి లేఖ ఇస్తాం.. దమ్ముంటే 11లోగా రైతుబంధు వేయి.
- 11లోగా రైతుబంధు వేయకపోతే కాంగ్రెస్ పార్టీని రైతులు చీల్చి చెండాడతారు.

సిద్దిపేట, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు.
కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రధాత అని హరీష్‌రావు అన్నారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుంది..? ఆలోచించండి. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు.
'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు,

12 లో



## కాంగ్రెస్ సర్కార్‌పై ఎంపీ వద్దిరాజు ఘాటు దాడి

### రాష్ట్రంలో అరాచక పాలన... ఇది కేసుల, పోలీసుల ప్రభుత్వం



ఖమ్మం/కొత్తగూడెం, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,

04 లో

## సీఎం రేవంత్‌పై ఈసీకి జాగృతి ఫిర్యాదు

### ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం... ఇది స్పష్టమైన నియమావళి ఉల్లంఘన



హైదరాబాద్/నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజాధనం ఖర్చు చేస్తూ ఎన్నికల

12 లో

## ఇప్పటికే మోసపోయాం..
## మళ్లీమళ్లీ మోసపోవద్దు



- సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ నేత, మాజీ జగదీష్‌రెడ్డి పిలుపు

సూర్యాపేట, నేటిధాత్రి:
పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం

12 లో

## అవినీతి పార్టీ బీఆర్ఎస్

### కేసీఆర్ బిడ్డనే స్వయంగా చెబుతున్నది : మంత్రి వివేక్



మెదక్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని కేసీఆర్ బిడ్డ కవితనే చెబుతున్నదని కార్మికశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి వివేక్‌వెంకటస్వామి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ పేరిట రూ.65 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మెదక్, రామాయంపేట, నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర

04 లో

## కాంగ్రెస్ పార్టీకి సురుకు పెట్టాలె.. లేదంటే
## మోసాలు కొనసాగుతాయ్ : కేటీఆర్



సిరిసిల్ల , నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు.
కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి,

04 లో




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 6-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 265 రూ॥ 6.00



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్

9908658888, 9989138678, 6281849354



# నేటిధాత్రి 21

# 21వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# కాంగ్రెస్ పార్టీకి సురుకు పెట్టాలె.. లేదంటే మోసాలు కొనసాగుతాయ్ : కేటీఆర్



సిరిసిల్ల , నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు.

కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు.


'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది..? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్ధాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలి. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అది మంచా, చెడా అన్న విషయాన్ని గుర్తించి ఓటు వేయాలి' అని కేటీఆర్ సూచించారు.

ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న పూదరి సునీత ప్రభాకర్

- 39 డివిజన్ లో విజయం దిశగా కాంగ్రెస్
- ప్రజల నుంచి అపూర్వ స్పందన



మంచిర్యాల, నేటిధాత్రి:
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని 39 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూదరి సునీత ప్రభాకర్ ప్రచారంలో పాల్గొంటున్నారు. డివిజన్ ప్రజలను నిత్యం కలుస్తూ ఎన్నికల్లో హస్తం గుర్తుకే ఓటేసి తమను గెలిపించాలని కోరారు. మరోసారి తమను గెలిపిస్తే డివిజన్ సమస్యలను పూర్తిగా తీర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# వీధి దీపాలు వెలిగించేందుకు ఈ ప్రభుత్వం వద్ద డబ్బులేవు: కేంద్ర మంత్రి



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు.

పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.

ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

- ఆర్గానికి నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు
- తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు

అమరావతి, నేటిధాత్రి:
శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టోస్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై ఎంపీ వద్దిరాజు ఘాటు దాడి

## రాష్ట్రంలో అరాచక పాలన... ఇది కేసుల, పోలీసుల ప్రభుత్వం



ఖమ్మం/కొత్తగూడెం, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అధోగతి బాట పట్టిందని ఆయన మండిపడ్డారు.

గురువారం కొత్తగూడెం పట్టణంలో ఎంపీ వద్దిరాజు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 10వ డివిజన్ బూడిదగడ్డ, 58వ డివిజన్ హనుమాన్ బస్తీ, 25వ డివిజన్ ఏ పవర్ హౌస్ ప్రాంతాల్లో కాలినడకన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఘనంగా గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో నేడు అరాచక పాలన సాగుతోందని, ఇది కేసుల ప్రభుత్వం, పోలీసుల ప్రభుత్వంగా మారిందని ఆరోపించారు. అక్రమ కేసులు, బెదిరింపులు, వేధింపులు, అరెస్టులతో ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు కొండంత అండగా కేసీఆర్ ఉన్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అని, పాలకుల పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ రెండేళ్ల పాలనను, రేవంత్ రెడ్డి రెండేళ్ల ప్రభుత్వాన్ని ప్రజలు పోల్చి చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తప్పక భంగపాటు తప్పదని హెచ్చరించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, అభ్యర్థులు వేల్పుల వీరమ్మ, ఏమునూరి శివకృష్ణ, వేముల ప్రసాద్ బాబు, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నవతన్ తదితరులు పాల్గొన్నారు.

సుమారు ఆరు కిలోమీటర్ల మేర కొనసాగిన ప్రచారంలో వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు గులాబీ జెండాలతో పాల్గొన్నారు. "జై తెలంగాణ -- జైజై తెలంగాణ", "బీఆర్ఎస్ జిందాబాద్", "వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం", "కారు గుర్తుకే మన ఓటు" అంటూ నినాదాలతో ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును మహిళలు హారతులతో స్వాగతించి, బొట్టు పెట్టారు. అభ్యర్థులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# వేసవికి ముందస్తుగా త్రాగునీటి ఏర్పాట్లు చేయాలి: భావన

## వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారి ఆదేశాలు



- వేసవికి ముందస్తు త్రాగునీటి ఏర్పాట్లు
- నల్లబెల్లిలో బోరు బావుల పరిశీలన
- మిషన్ భగీరథపై పంచాయతీ అధికారుల ఫోకస్
- నీటి సమస్యల నివారణకు అధికారుల చర్యలు

వరంగల్/వర్ధన్నపేట, నేటిధాత్రి :
రానున్న వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారి భావన అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఆమె పర్యటించి త్రాగునీటి సరఫరా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



గ్రామంలో ఉన్న బోరు బావులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ ట్యాంకులు, పైప్‌లైన్లను సమగ్రంగా పర్యవేక్షించి నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్‌తో కలిసి గ్రామంలోని బోరు బావులు, మిషన్ భగీరథ ట్యాంకులు, పైప్‌లైన్లను పరిశీలించారు. పాడై ఉన్న బోరు బావులను గుర్తించి వాటిని వెంటనే రిపేర్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఫణిందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?



డెస్క్, నేటిధాత్రి:
నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.




# గాంధీనగర్ విమెన్స్ హాస్టల్‌లో అగ్నిప్రమాదం

- సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- ఉదయం అంతా బయటకు వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

హైదరాబాద్, నేటిధాత్రి:
ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ÷ర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న
# కౌన్సిలర్ అభ్యర్థి పద్మ వెంకటనారాయణ గౌడ్





- అన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తా
- 29 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్

నర్సంపేట,నేటిధాత్రి:
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా 29వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. అవార్డు అభ్యర్థి నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ప్రజలు స్వాగతాలు పలుకుతూ మద్దతు తెలుపుతున్నారు. కారు గుర్తుకే మీ ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టగా పలువురు వార్డు ప్రజలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి పద్మ వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన నర్సంపేటలో అభివృద్ధి చేయడంలో శూన్యంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధి పేరుతో చేస్తున్న పనులు గత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి తెచ్చిన విధులేనని ఇప్పుడు కొత్తగా స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి తెచ్చిన నిధులు ఏమి లేవని ఎద్దేవా చేశారు. 29 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ప్రజలు గమనించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఓటర్లకు చూపుతూ ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని ప్రజలను కోరినట్లు తెలిపారు. ఈ ప్రచారంలో ఎన్నికల ఇన్చార్జి మనోహర్ గౌడ్, స్థానిక ఇన్చార్జి కుమారస్వామి, ఇర్ఫాన్, అరవింద్ గౌడ్ పలు వురు బిఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు,మహిళా నాయకులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

హైదరాబాద్, నేటిధాత్రి:
రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పోగొట్టుకున్న బ్యాగ్‌ను దొరకబట్టిన పోలీసులు

### పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ

హైదరాబాద్, నేటిధాత్రి:
కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు. ఇదే విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

### సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

హైదరాబాద్, నేటిధాత్రి:
గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు.
ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

## పవన్ కల్యాణ్‌ను అడ్డుపెట్టుకుని తెలంగాణ మీద విషం చిమ్ముతున్న బీజేపీ : మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు.
ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు.

## తెలంగాణ మున్సిపాలిటీలోని మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



వేములవాడ-రాజన్న సిరిసిల్ల జిల్లా , నేటిధాత్రి:
మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మున్నూరు కాపు భవన్ లో రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మాదిగ హక్కుల దండోరా ముఖ్య నాయకులు కార్యకర్తలు.మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మరియు అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆధ్వర్యంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో జరగబోయే ఎన్నికల్లో మాదిగ కులస్తులందరూ ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, దళిత వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. మాదిగల హక్కులు, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, అందుకే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కోరారు. ఈ ఎన్నికల్లో మాదిగల ఓటు కీలకమని, అందరూ బాధ్యతగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్రస్థాయి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాదిగల ఐక్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో అందే భవాని , కవ్వంపల్లి రవీ, కూడెల్లి ప్రవీణ్ కుమార్, సప్పి పోశయ్య, ఎలుకంటి జనార్ధన్, బొడ్డు రాములు , కృష్ణ పెల్లి రాజలింగం, జంగాపల్లి రాజనర్స్, చిలక రాజేష్, తాటిపల్లి బాబు, గాలి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో డబ్బుతో కాదు..
# నమ్మకంతోనే గెలుస్తాం

## మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బీఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు

కరీంనగర్, నేటిధాత్రి:
ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి



- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం

అమరావతి, నేటిధాత్రి:
తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 23వ వార్డులో శ్రీకర్ గౌడ్ కు మద్దతుగా జిల్లా మీడియా కన్వీనర్ అశోక్ ప్రచారం



వనపర్తి నేటిధాత్రి .
వనపర్తి పట్టణ ములో మాజీ మున్సిపల్ చైర్మన్ అవినీతి మచ్చ లేని బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పలస రమేష్ గౌడ్ కుమారుడు పలస శ్రీకర్ గౌడ్ కు .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి యువతను ప్రోత్సహించాలని బీ ఆర్ ఎస్ తరుపున మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి 23వార్డులో బీ ఆర్ ఎస్ టికెట్ కేటాయించారని జిల్లా బీ ఆర్ ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు ఈసందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ.
పలుస.రమేష్ గౌడ్ నిస్వార్ధ,నీతి,నిజాయితీ,మచ్చలేని నాయకులుగా వనపర్తి లో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు ఆయన కుమారుడు శ్రీకర్ గౌడ్ కూడా రాజకీయాల పట్ల ఆసక్తి కలిగి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అని తెలిపారు 23వార్డులో శ్రీకర్ గౌడ్ ను గెలిపించాలని ప్రజలను మీడియా ఇంచార్జీ నందిమల్ల.అశోక్ పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా అశోక్ ఇంటింటికి తిరిగి మహిళలకు,,యువకులకు శ్రీకర్ గౌడ్ ను పరిచయం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం లో 23 వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థి తండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,ఎంట్ల.శ్రీను, పెంటయ్య, జయరాములు,అనిపాటి.రాము తదితరులు పాల్గొన్నారని అశోక్ తెలిపారు

# 19వ వార్డులో జోరుగా బిఆర్ఎస్ ప్రచారం



ప్రజలకు అందుబాటులో ఉంటా-అభ్యర్థి ఏకు బాబు (బొబ్బిలి)

**పరకాల,నేటిధాత్రి:** పట్టణంలోని మున్సిపాలిటీ 19వ వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి ఏకు బొబ్బిలి(బాబు) ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రచారంలో ఇన్చార్జిలు బొట్ల శ్రీను,దోమల శ్రీనివాస్ వార్డు అధ్యక్షులు ఏకు కార్తీక్ లు మాట్లాడుతూ 27 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా స్థానిక సంస్థ ఎలక్షన్ లో ప్రచార నిర్వహించే నైతిక హక్కు లేదని అంకెల గారడి తో ప్రజలను మోసం చేస్తున్నారని మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అధిక మెజార్టీతో గెలిపించి రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జలాలుద్దీన్,సాదిక్,బండి శ్రావణి,బొచ్చు రాజు,ఏకు ప్రవీణ్,ఏకు శివతేజ,కొమ్ముల మహేష్,ఒంటేరు రాకేష్,ఏకు వంశీ మరియు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమం



**జహీరాబాద్, నేటిధాత్రి:** కలెక్టర్ బిల్డింగ్ లోనీ కో ఆఫ్ రేటివ్ కార్యాలయం లో కె. శ్రీనివాస్ రావు అసిస్టెంట్ రిజిస్టర్ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాస్ మరియు జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం సహజమే కె. శ్రీనివాస్ రావు అసిస్టెంట్ రిజిస్టర్ చేసిన సేవలు సిరస్కలం గుర్తుండి పోత యనారు మరియు వారి శేష జీవితాన్ని సంతోషంగా ఆయుర ఆరోగ్య లతో గడపాలని కోరారు ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిజిస్ట్రర్లు పోమ్ సింగ్ ఇందిరా రామకృష్ణ సీనియర్ ఇన్స్ పెక్టర్ లు శివ లింగ వర ప్రసాద్ నిర్మలా నవీన్ కుమార్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి షేక్ నిసార్ అహ్మద్ సొసైటీ కార్యదర్శులు శ్రీనివాస్ విజయ్ కుమార్ రాములు సిరాజ్ మధుసూదన్ రెడ్డి సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొని కె. శ్రీనివాస్ రావు గారికి సన్మానం చేసి అభినందనలు తెలిపారు

# రత్నం సుమాంజలి అవినాష్ ను గెలిపించండి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రత్నం సుమాంజలి అవినాష్ వార్డు ఇన్చార్జి ఇగ మహేందర్ జి కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడో వాడు టిటి కోటర్స్ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాను అలాగే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీస్సులతో వార్డు అభివృద్ధి కోసం పని చేస్తాను ఏడవ వాడు ఓటర్సు అందరూ మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించగలరని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వార్డులో దీప్తి,రాకేష్ రావు ల ప్రచారం



**పరకాల, నేటిధాత్రి:** 14వ వార్డ్ లో ప్రతి గల్లీ,గల్లీల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల దీప్తి,రాకేష్ రావు గెలుపే లక్ష్యంగా వార్డ్ లో సుడిగాలి పర్యటనలో భాగంగా ఇంటింటి ప్రచారంలో వార్డ్ప్రజలు,ఆప్యాయతో ఆశీర్వదించి,మంగళ హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి ఎండీ జాకిర్ అలీ,మాజీ ఎంపీటీసీ పాడి నవతా భగవాన్ రెడ్డి,వార్డ్ అధ్యక్షులు బండి వెంకటేష్, పట్టణ అధికార ప్రతినిధి మాక్స్ ద్ అలీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ బియా బాని,ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు,మంజూర్ అలీ,ఖలీం,మహిళ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయం సాధించాలి



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఎమ్మెల్యే మాణిక్ రావు జహీరాబాద్ పట్టణంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్,మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం,మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. అనంతరం వివిధ వార్డ్ లకు ముఖ్య నాయకులను ఇంచార్జి లుగా ప్రకటించి,పార్టీ మున్సిపల్ అభ్యర్థులను ఇంచార్జిలకు పరిచయం చేశారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే ,నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల బానిస పాలనకు చరమగీతం పాడి తెలంగాణకు కె.సి.ఆర్ విముక్తి కలిగించారని కానీ నేడు రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్ర పాలకుల తొత్తుగా మారి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు అని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కె.సి.ఆర్ గారి సంక్షేమ పథకాలు,మనం చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఐకమత్యంగా పనిచేసి గెలిపించుకోవాలని టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని పార్టీ భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని బరోసా ఇచ్చారు 420హామీలు, 6గ్యారంటీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా వంటి పథకాలు ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు మున్సిపల్ ఎన్నికల విజయం కె.సి.ఆర్ గారికి కానుక కావాలి. సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు రాని వాళ్ళు సమర్థులు కారని పార్టీ అభిప్రాయం కాదని వారికి కూడా పార్టీ తగిన రీతిలో గౌరవం ,ప్రాధాన్యత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఆర్ సుభాష్ మాజీ కౌన్సిలర్స్, మాజి సర్పంచ్ లు , ఎంపీటీసీ లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోహీర్ మున్సిపల్ ప్రచారంలో దూసుకుపోతున్న మజ్లిస్ పార్టీ

**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహీర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సందడి నెలకొంది. ఏఐఎంఐఎం పార్టీ తన పట్టు నిరూపించుకోవడానికి ఆరుగురు అభ్యర్థులను బరిలోకి దించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు కోహీర్ పట్టణ వీధుల్లో ప్రచారం చేస్తూ, మజ్లిస్ గుర్తు 'పతంగి' (గాలిపటం) కు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. కోహీర్ పట్టణలో మజ్లిస్ జెండా ఎగరేసి 'పతంగి' పార్టీ అధ్యక్షునికి బహుమతిగా అందజేస్తామని పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ అన్నారు



మొట్టమొదటిసారిగా కోహీర్ పట్టణంలో మున్సిపాల్ ఎన్నికలు జరగడం వల్ల పతంగి ఎగరేసి పార్టీని బలపరిస్తానని భారీ మెజారిటీతో మున్సిపల్ ప్రచారంలో దూసుకుపోతున్న మజ్లిస్ 'పతంగి'పార్టీ

# ఎన్నికల ప్రచార నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8, 27వార్డు జవహర్ కాలనీ, పైలెట్ కాలనీ కాలనీలల్లో సీపీఐ సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల 27వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి ఎర్రం అనుష సతీష్ కుమార్ 8వ వార్డు అభ్యర్థి సోతుకు రమ సమ్మయ్య గెలుపు కొరకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించింది అలాగే సన్నబియ్యం రైతులకు రుణమాఫీ పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ కావున కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి అని వారు అన్నారు 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మంత్రి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ నాయకుడు సమ్మయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధి కి పట్టం కట్టండి మాజీ మేయర్, ఎంసీ పల్లి ఎన్నికల ఇంచార్జి తోటకూర అజయ్ యాదవ్

▸▸ అద్రాక్ పల్లి లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మేయర్, ఎంసీ పల్లి ఎన్నికల ఇంచార్జి తోటకూర అజయ్ యాదవ్ కోరారు. మూడుచింతల పల్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అద్రాస్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పులి ప్రభాకర్, మేడమైన నాగరాజు ల తరపున గురువారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్



నరసింహులు యాదవ్, జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కుతాడి సాయికుమార్, యాదగిరి, గడ్డమిడి విజయ్, మాజీ సర్పంచ్ పత్తి యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

# ఆదరిస్తే వార్డు సమస్యలు తీర్చే దిశలో ముందుట

గూడెల్లి సదన్ కుమార్ 11వ వార్డు అభ్యర్థి

**పరకాల, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల సందడిలో భాగంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరకాల మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గూడెల్లి సదన్ కుమార్ ఇంటింట ప్రచారం గురువారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ దేవుడి దీవెనలు,తన వార్డులోని ప్రజల ఆశిస్సులు తనపై ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ తోనే పట్టణం వార్డు అభివృద్ధి చెందుతాయని తమ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై



ఓటువేసి ఆదరించి గెలిపించాలని గెలిపిస్తే వార్డు సమస్యలు తీర్చే దిశలో ముందుంటానని మీ కష్ట సుఖాలలో తోడుంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీర్చిన పార్టీ బిఆర్ఎస్ మాజీ మంత్రి,మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి

▸▸ అలియాబాద్ లో రోడ్ షో

**మేడ్చల్, నేటిధాత్రి:** పేదల కష్టాలు తెలిసిన నేత కెసిఆర్, కష్టాలు తీర్చిన పార్టీ బిఆర్ఎస్ అని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ని అలియాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి



రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. భారీ ఎత్తున్న రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తంటం నర్సింహా, బండి లక్ష్మీ రాంరెడ్డి, తూమ్ యమున శ్యామ్, మధుసూదనరెడ్డి, సగ్గ శ్రీనివాస్ యాదవ్, గుర్క కుమార్ యాదవ్ లకు ఓటు వేసి గెలిపించలని కోరారు.

# సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డులు

▸▸ మంచిర్యాల మార్టిన్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

▸▸ యువ విజేతలకు సత్కారం

**మంచిర్యాల, నేటిధాత్రి:** సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ హైదరాబాద్ లక్డీకాపూర్ లోని రవీంద్రభారతిలో మంగళవారం ఏర్పాటు చేశారు. సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులు ఒలంపియాడ్ టాపర్ల



విశేషమైన విజయాలను సాధించిన విద్యార్థులకు 20, గోల్డ్,40 స్టేట్,400 డిస్ట్రిక్ట్,20 గురుబ్రహ్మచిత్రాలయ యువ విజేతలకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా గంట శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్,అధ్యక్షులు చింతమనేని ప్రభాకర్ ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్,ప్రత్యేక అతిధి సినిమా భారతీయ నటుడు శ్రీకాంత్, భారతీయ నటుడు శివాజీ రాజా,లయన్ డాక్టర్ వై.కిరణ్, చైర్మన్-సూచిరిండియా గ్రూప్ కాన్సుల్ జనరల్ -బల్గేరియా రిపబ్లిక్ టి.జి ౘ ఏ.పి , సైకాలజిస్ట్, పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల విద్యార్థులు 1లక్షకు పైగా విద్యార్థిని,విద్యార్థులకు ఏర్పాటు చేసిన టాలెంట్ టెస్టులలో మంచిర్యాల నస్పూర్ మండలంలోని మార్టిన్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు 8 మంది పోటీలో పాల్గొనగా 5వ తరగతి చదువుతున్న విద్యార్థి బైరం కాంక్షిత మొదటి స్థానంలో గెలిచారని మిగతా విద్యార్థులు వివిధ స్థానంలో గెలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహ సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా సర్ సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డులు సాధించిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని రంగాలలో విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి విజేతలుగా గెలుపొంది తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

▸▸ అద్రాస్ పల్లి లో గడపగడప ప్రచారంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, నేటిధాత్రి:** నీళ్లు రావాలన్న నిధులు కావాలన్నా కేవలం టిఆర్ఎస్ తోటే సాధ్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ముడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని అద్రాస్ పల్లి లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అజయ్ కుమార్, నాగరాజు ల తరపున గడప గడప ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ



ప్రజలను కష్టాలపాలు చేస్తున్న కాంగ్రెస్ కు అవకాశం కల్పించొద్దన్నారు. ప్రజల కష్టాలు తెలిసి కన్నీళ్లు తీర్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని నేడు కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో 60 ఏండ్లు వెనకకు పోయ్యిమన్నారు. మరిచిపోయి కూడా కాంగ్రెస్ కు ఓటు వేయొద్దన్నారు. గడప గడప ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆది అజయ్, నాగరాజు లకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమలలో ఇంచార్జ్ గజ్జెల నాగేష్, యువనాయకులు డాక్టర్ భద్ర రెడ్డి, నాయకులు ఆది రమేష్, నర్సింలు, వెంకటేష్, చిరంజీవి, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులు, డీసీఎం ఢీ పెను ప్రమాదం తప్పింది

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండల పరిధిలోని రాయి పల్లి చౌరస్తా వద్ద గురువారం ఉదయం తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ బస్సులు, ఒక డీసీఎం వాహనం ఒకదాని కొకటి ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. స్వల్పంగా వాహనాలు దెబ్బతిన్నాయి. స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టి, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.



## నర్సింగపురం గ్రామానికి రేషన్ షాపు కేటాయించాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సింగాపురం గ్రామానికి రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట మండలం ఇటకాలపల్లి గ్రామంలోని రేషన్ షాపు ముందు నిరసన వ్యక్తం చేశారు. రేషన్ సరుకుల కోసం రెండు కిలోమీటర్ల దూరంలో గల ఇటకాలపల్లి రేషన్ షాప్ లో బియ్యం తీసుకోవడం జరుగుతుందన్నారు.వృద్ధులు, ఒంటరి మహిళలు ఉ ండడంతో బియ్యం మోసుకొని రావడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మా గ్రామంలో 196 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల ఇబ్బందులకు గుర్తించి గుర్తించి రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇటుకాలపల్లి గ్రామపంచాయతీ 9,10వ వార్డు మెంబర్లు ఈర్ల అనిల్ కుమార్, లింగదారి శంకర్,మాజీ ఉపసర్పంచ్ మాలగాని రాజు గ్రామ పెద్దలు గొర్రె మొగిలి ,నూకల మరి సంపత్, మహేంద్ర చారి, భూసాని జితేందర్ ,బాలాజీ లావుడియా ,మొగిలి ,మహిళలు గొర్రె చంద్రకళ, మాలగాని ఉమా, గొర్రె మణెమ్మ ,భర్తీపాక రాజక్క ,అజ్మీర్ లలిత ,భూసాని విజయ ,గొర్రె రాణి, గొర్రె సుమలత ,భూసాని విజయ, వాంకుదత్ శ్యామల ,నూకల మరి అమరావతి, పి. సుగుణ గ్రామస్తులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా అవకాశం కల్పించండి 8వ వాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంఠం శ్వేత కృష్ణారెడ్డి

▶▶ అలియాబాద్ లో గడపగడప ఎన్నికల ప్రచారం

**మేడ్చల్ , నేటిధాత్రి:** ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని అలియాబాద్ మున్సిపల్ 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కంఠం శ్వేతా కృష్ణారెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అలియాబాద్ ఎనిమిదో వార్డులో గురువారం గడపగడప ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా మున్సిపల్ అభివృద్ధికి తనవంతుకు చేస్తానని అన్నారు.



మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల, నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ భూముల గురించి మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు.


**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, పాత లింగయ్య, ఆరేపల్లి నరసయ్య. ఎస్ఎం కొత్తపల్లి భూముల పై ఫారెస్ట్ అధికారులు వేయిస్తున్న ఫెన్సింగ్ నిలిపి



వేయిట గురించి మంత్రి కి మరియు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి వివరించడం జరిగింది. వెంటనే మంత్రి ఫారెస్ట్ డిఎఫ్ఓ కి ఫోన్ ద్వారా మాట్లాడి ఈ సమస్య పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ వ్యవస్థ పట్టించు కోని అధికారులు

**శాయంపేట, నేటిధాత్రి:** ఏండ్ల క్రితం చేసిన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది తూ తూ మంత్రం గా అధికారుల పని తీరు ఉండడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని పలుమార్లు మొర పెట్టు కుంటున్న ఏ ఒక్కరు స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





▶▶ రోడ్డు పోశారు... డ్రైనేజీ మరిచారు

శాయంపేట పత్తిపాక ప్రధాన రహదారి నిర్మించారు కానీ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించలేదు. నిర్మించియున్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడైపో యింది ఫలితంగా గత అనేక రోజులుగా డ్రైనేజీ పూర్తిగా కూడుకుపోయి పందులు కుక్కలు చెత్తాచెదారం స్వేరావిహారము వల్ల డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారి మురుగు నీరు ఇండ్ల పక్కకు పేరుకపో తుంది. అధికారులకు చెప్పిన కూడా నామమాత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు దీంతో తిరిగి సమస్య ఉత్పన్నమ వుతుంది అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా కూడా నామమాత్రంగా చేసి వెళ్ళిపోతున్నారే తప్ప శాశ్వ తంగా పరిష్కారం చూపెట్టలే దని ప్రజలు స్థానికులు వాపో తున్నారు ఇప్పటికైనా అధి కారులు శాశ్వతంగా పరిష్కా రం చేయాలని ప్రజలు కోరుతున్నారు

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మాల్లోసారి మోసపోవద్దు.. గోసపడొద్దు..

**జహీరాబాద్, నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటి ప్రచారంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ గారులి పాల్గొని 15వవార్డ్ బసవేశ్వర్ స్ట్రీట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మజ గారిని 28 వ వార్డ్ అర్యనగర్ మడపతి శివ కుమార్ స్వామి గారిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత ఎన్నికల్లో సాధ్యంకాని హామీలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు.

ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని నిలదీయాలన్నారు

ప్రజలారా ఆలోచించండి కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మల్లోసారి



మోసపోయి గోసపడొద్దు.బిఆర్ఎస్ పాలనలో ఎట్లుండే..ఇప్పుడెట్లున్నది ఆలోచించండి.పరకాల పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్కపైస పనిచేయలేదు.బిఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు రంగులేసి మేమే చేసినామని గప్పాలు గొడుతున్నారు.వాళ్లేని మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు.ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారు.ఎప్పుడెప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దింపుతామని ప్రజలు వేచి చూస్తున్నారన్నారు ప్రజల ఆశీస్సులతో జహీరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎల్లప్పుడూ ప్రజల వెంటే



▶▶ 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

**పరకాల,నేటిధాత్రి:** మున్సిపాలిటీలోని 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలను నేరుగా కలుసుకుని మాట్లాడారు ఇంతకుముందు లాగానే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు ప్రజలతోనే మమేకమై ఉంటామని వార్డులో తాగునీరు,డ్రైనేజీ సమస్యలు లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ప్రజల నుంచి తమకు మంచి స్పందన లభించిందని తెలిపారు.పేదల సంక్షేమం కోసం మహిళల భద్రత, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

**డెస్క్, నేటిధాత్రి:** పెరిగిపోతున్నజనాభాకు అనుకూలంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి దీంతో డ్రైనేజీ నీరు



అంతా చెత్తాచెదారంతో పేరుకపోయి పొంగిపొర్లి ఏరులై పారి అనావాసాల మధ్య నిలిచిపోతుంది. అదేవిధంగా పందులు కుక్కలు స్వేద విహారం వల్ల దుర్వాసన వెదజల్లుతుంది. అధికారులు పాడైన డ్రైనేజీ వ్యవస్థను తొలగించి వాటి స్థానంలో కొత్త డ్రైనేజ్ ని నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను వేడుకుంటున్నారు

## రాయిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండల పరిధిలోని రాయిపల్లి చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, తెలంగాణ ఆర్టీసీకి చెందిన ఒక బస్సు,కర్ణాటక ఆర్టీసీకి చెందిన రెండు బస్సులు,ఒక డీసీఎం ఒకదానికొకటి ఢీకున్నాయి అటుగా వెళుతున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ తమ వాహనాలు ఆపి ప్రమాద వివరాలను ఘటన స్థలం వద్ద ఉన్న వారిని అడిగి తెలుసుకుని క్షతగాత్రులని ఆసుపత్రికి తరలించి వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని కోరారు

## సీఎం కప్ చెస్ పోటీలలో లవన్ బాబు జిల్లా స్థాయికి ఎంపిక



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాటూరు లవన్ బాబు ఇటీవల జరిగిన సీఎం కప్ నిర్వహించిన చెస్ పోటీలలో తన ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సీఎం కప్ టోర్నమెంట్లో, చిట్యాల మండల స్థాయి చెస్ టోర్నీ లో పాల్గొని లవన్ బాబు హోరహోరి గా తలబడి.. మండల స్థాయి లో విజేతగా నిలిచి.. జిల్లా స్థాయికి ఎంపీక అవ్వడం జరిగింది. జిల్లా స్థాయికి ఎంపికైన లవన్ బాబును క్రీడాకారులు అధికారులు అభినందించి ఇంకా బాగా ఆడి రాష్ట్రస్థాయిలో మండలానికి జిల్లాకు పేరు తీసుకురావాలని అన్నారు.

## బాలానగర్ లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం



**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో జనరల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ఎంఈఓ శంకర్ గురువారం ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తామన్నారు. గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో పాల్గొనవలసి ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లెనిన్ గౌడ్, నందమోని రాజేశ్వరి దత్తాత్రేయ, వార్డు సభ్యులు, వివిధ పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం..

▶▶ చందానగర్‌లో జనసేన శ్రేణుల నిరసన

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన బాధ్యతారహితమైన వ్యాఖ్యలను నిరసిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో జనసేన కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.



ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమపై పోలీసులు అతిగా వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై జాతీయ సమగ్రత కోసం పనిచేస్తున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని విమర్శించే హక్కు మహేష్ గౌడ్‌కు లేదని మండిపడ్డారు. ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే గతంలో టీ=ూ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని వారు హెచ్చరించారు.బెదిరింపులకు, అణచివేతలకు జనసేన కార్యకర్తలు భయపడరని, ప్రజల పక్షాన, తమ నాయకుడి గౌరవం కోసం పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బి. అరుణ్ కుమార్, ప్రవీణ్ సహో, హరి నాయక్, అశోక్, ఇందుమతి, మాధవరావు, శ్రవణ్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయి పల్లి చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పిన ప్రాణాపాయం

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండల పరిధిలోని రాయి పల్లి చౌరస్తా వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెలంగాణ ఆర్టీసీకి చెందిన ఒక బస్సు, కర్ణాటక ఆర్టీసీకి చెందిన రెండు బస్సులు, అలాగే ఒక డీసీఎం వాహనం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో



అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్వల్పంగా వాహనాలు దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉండగా, దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## నాగుర్ల ను సన్మానించిన ఫర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు



**నడికూడ, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ తెలంగాణ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన. నడికూడ మండల ఫర్టిలైజర్ పేస్టి సైడ్స్ అండ్ సీడ్స్ మండల నాయకులు అశోక్ గౌడ్,విక్రమ్ రెడ్డి,ప్రభాకర్ రావు,నారగాని కుమారస్వామి,రాజు, రవీందర్,వెంకటేశ్వర్లు,నమస్తే తెలంగాణ రిపోర్టర్ పంచనేని భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ అభ్యర్థి గాదం రమను ఆశీర్వదించండి

▶▶ గాదం లలిత బిజెపి మహిళా మోర్చా భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా 27వ వార్డు బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాదం రమణ కుమారి శోభ పోచయ్య గెలుపుకై ఇంటింటి ప్రచార నిర్వహించిన గాదం లలిత బిజెపి మహిళా మోర్చా భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఆశీస్సులతో బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గాదం రమ శోభ పోశయ్య కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మి మానస జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ప్రధానోత్సవని ఆహ్వానించిన డాక్టర్ రాజశేఖర్ శివ చారి



**జహీరాబాద్, నేటిధాత్రి:** శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ అక్క మహాదేవి బహుభాష జాతీయ సదస్సు సంస్కృతిక భవన్ ప్రారంభోత్సవ గ్రంథవిష్కరణ మరియు శ్రీ అక్క మహాదేవి జాతీయ పురస్కర ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన డాక్టర్ రాజశేఖర్ శివ చారి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తిరుపతిని గెలిపించాలి

**▶▶మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** స్థానిక మున్సిపల్ ఎన్నికలలో భాగంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గ్యాదశీగి తిరుపతిని గెలిపించాలి అలాగే 18 వార్డు లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తాను కాలనీలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు తాగునీరు సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తానని వారు ప్రజలకు హామీ ఇచ్చారు కావున 18వ వార్డు ప్రజలు అందరూ గ్యాదశీగి తిరుపతి కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించగలరని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రూ. 90 కోట్లతో నర్సంపేట పట్టణ అభివృద్ధి

**▶▶నర్సంపేట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**

**▶▶26 వ వార్డుతో పాటు పలు వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం**

**▶▶వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా...అభ్యర్థి గాజుల విమల రాము.**

**▶▶త్వరలో ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నాం**



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం కోసం అంతర్గత సిపి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాల కోసం మరో రూ. 90 కోట్లతో నర్సంపేట పట్టణం అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభం కాదా మరికొన్ని పనులను మొదలుపెట్టనున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న గాజుల విమల రాము ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇందిరమ్మపాలనలో పట్టణానికి 5 వేల ఇండ్లు ఇచ్చనం.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వేలాది ఇండ్లను ఇచ్చి నిరుపేదలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం ఇస్తున్నాం. సాధారణ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు,మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.మహిళలు నా ఆడబిడ్డలు అన్న కేసీఆర్.. ఆయన ప్రభుత్వంలో మహిళలకు ఏమీ చేయలేదని ఆరోపించారు. నర్సంపేటలో 8600 మంది మహిళలకు 1.61 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం రూ. 90 కోట్లతో పనులు చేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎంత కష్టమైన.. ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితుల్లో ఉన్న ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం క్రమేపీ హామీలు మెరవేర్చుతూ ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే దొంతి వివరించారు. ఎన్నికల్లో ఇతర పార్టీలు చెప్పే మాటలకు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజలను కోరారు.



**▶▶వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా...** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 26వ వార్డు గత 10 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆ వార్డు కౌన్సిల్ అభ్యర్థి గాజుల విమల రాము వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే మా వార్డు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మూడు కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన ఓడిపోయిన ప్రజలే వెంటే ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని కౌన్సిల్ అభ్యర్థి గాజుల విమల రాము ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ గాజుల రమేష్, వద్దే కరాటే కుమార్, ఇన్చార్జిలు తోకల శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పెద్ది మైపాల్ రెడ్డి, గుడిపూడి అరుణ రామచందర్,బాబురావు పలువురు నాయకులు,వార్డు ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# కేతకీ సంగమేశ్వర ఆలయంలో దళారుల దౌర్జన్యం

**▶▶చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ డిమాండ్**

**▶▶అనధికార పూజారుల ఆగడాలు**

**▶▶ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ ఫిబ్రవరి 05 ఝరాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కొంతమంది దళారులు, అనధికార పూజారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ భక్తులను వేధిస్తున్నారని ఝరాసంగం మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పటేల్ తీవ్రంగా ఆరోపించారు. పూజల పేరుతో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, రసీదులు ఇవ్వకుండా ఆలయ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార పూజారులు అభిషేకాలు, అర్చనలు, గుండం పూజలు, వాహన పూజలు, నిత్యాన్నదానం పేరుతో సొమ్ము కాజేస్తూ గుండాయిజానికి పాల్పడుతున్నా ఎండోమెంట్ యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలతో వీరు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. గురువారం ఆలయంలో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గుండం పూజ పేరుతో ఒక అనధికార దళారి పూజారి భక్తుల వద్ద నుంచి రసీదు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు కలిగించడంతో, భక్తులు ఆలయ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో చైర్మన్ మరియు అనధికార దళారి పూజారి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇలాంటి అనధికార దళారులు, పూజారులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయంలో పూజలు పూర్తిగా రసీదు విధానంలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎండోమెంట్ అధికారులను రజిని ప్రియ సంతోష్ పటేల్ డిమాండ్ చేశారు.

# జిల్లా అధికారతో కలెక్టర్ సమావేశం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లాలో ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీఎం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవాదాయ, డిఆర్డీఓ, ఎక్సైజ్, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా శాఖల వారిగా నిర్వర్తించాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు.హెలిప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కోటంచ, చెల్పూర్ రెండు హెలిప్యాడ్‌ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే సభ ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చెల్పూర్ లో పబ్లిక్ మీటింగ్ జరిగే ప్రాంతంలో ఆయుష్ ఆసుపత్రిలో సేఫ్ హౌస్, అలాగే మీటింగ్ ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి శాఖ. హెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని,అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రవాణా శాఖ.సీఎం కాన్వాయ్‌కు అవసరమైన వాహనాల ఏర్పాటు,సీఎం ప్రయాణానికి వినియోగించే వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు,అనుభవజ్ఞులైన డ్రైవర్ల నియామకం చేయాలని స్పష్టం చేశారు.దేవాదాయ శాఖ.కొడవటంచ ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,వీఐపీల ప్రోటోకాల్, పురోహితుల నియామకం చేయాలని సూచించారు.కొడవటంచ ఆలయ ప్రాముఖ్యత తెలియజేసేలా వివరమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాతో మన జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సీఎం పర్యటన సమాచారం తెలియజేయాలని తెలిపారు.పబ్లిక్ మీటింగ్ ప్రాంగణంలో సైన్ బోర్డులు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సిబ్బంది, వీఐపీ పాసులు, వాహన పాసుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 6.4 లక్షల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

**▶▶శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్**

**▶▶చేవెళ్ల బ్రాంచ్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ▶▶6,44,558 భీమా చెక్కు అందజేత**

**▶▶భీమా ప్రతి కుటుంబానికి ఓ వరం**



**చేవెళ్ల, నేటిధాత్రి:** మంగళవారం చేవెళ్ల మండలం మల్లారెడ్డిగూడ ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన చేవెళ్ల మండలానికి చెందిన కౌకుంట్ల నర్సిములు కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేవెళ్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ. 6లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మల్లరెడ్డిగూడ గ్రామానికి చెందిన కౌకుంట్ల నర్సిములు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్య కౌకుంట్ల లక్ష్మికి 6,44,558/- బీమా చెక్కును గురువారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్ మట్లాడుతూ ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల ఏదైనా అనుకోకుండా ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు కుటుంబానికి అండగా ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందని, బీమా చేయడం వల్ల కుటుంబానికి ధీమా ఉంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ఏజీఎం శ్రీనివాస్ సార్ బ్రాంచ్ మేనేజర్ హనుమంతు ఎగ్జిక్యూటివ్స్ హర్షవర్ధన్ వెంకటేష్ డివోస్ కుమార్, ఎస్ ఓ కుమార్ పాల్గొనడం జరిగింది.

# కట్ల పూర్ణచందర్ ను ఆశీర్వదించండి



**▶▶బీఆర్ఎస్ పార్టీ 5వార్డు ఇన్చార్జి చిరంజీవి**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కట్ల పూర్ణచందర్ నాయకులతో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తాను కావున ఐదో వార్డు ప్రజలందరూ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించి మున్సిపాలిటీకి కౌన్సిలర్ అభ్యర్థిగా పంపాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం



**▶▶18 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పల్లె శ్రీదేవి -రాజు**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బాగంగా 18 వ వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. 18 వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పల్లె లావణ్య రాజు లు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని 18 వ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి 18 వ వార్డ్ లో బలపరిచారని ప్రజలు అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను కోరారు. హస్తం గుర్తు కు ఓటు వేసి భారీ విజయం అందించాలని ప్రచారం చేశారు.గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# క్యాతనపల్లి లో బాల్క సుమన్ ఎన్నికల ప్రచారం



**▶▶మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య**

**▶▶రాష్ట్ర ప్రభుత్వం పై కలిసి పోరాటం చేసేందుకే పొత్తు...**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్,అమరవాది ఏరియాలలో బిఆర్ఎస్, సిపిఐ ప్రజా కూటమి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి బలపరుస్తున్న 22 వార్డులలో సుమారు అన్ని సీట్లు గెలుస్తున్నామని, మున్సిపాలిటీ గద్దె పై గులాబీ జెండా, ఎర్ర జెండా కలిసి ఎగరేస్తున్నామని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య లు అన్నారు.అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మీద కలిసి పోరాటం చేసేందుకు కలిసి పని చేస్తున్నామని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా ను వాడుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రచారం చేసి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఒక్క ఓటరును గుర్తించి, వారు ఎక్కడ ఉంటున్నారో కనుక్కొని వారిని ఇక్కడికి రప్పించి ఓటు వేయించేలా కార్యకర్తలంతా ప్రయత్నం చేయాలని కోరారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శూన్యం అనే కరపత్రాన్ని కూడా ప్రచార సమయాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ ప్రాంతంలో అధికార కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంగా అభ్యర్థులను బెదిరించడం చేస్తున్నారని,దానిని ప్రజలంతా కలిసి తిప్పి కొట్టాలని అన్నారు. అధికారం రాకముందే దౌర్జన్యం చేస్తే అధికారం వచ్చాక మున్సిపాలిటీని ముంచుతారని, ప్రజలంతా గమనించి మీకు కావలసిన అభ్యర్థులనే గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో గొడవలకు దిగడం మంచి సంస్కృతి కాదని స్పష్టం చేశారు. వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవలేకనే బారాస అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు, ఇంచార్జ్ పల్లె భూమేష్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాన్సిలర్ అభ్యర్థులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌన్సిలర్ అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ, సిపిఎం సిపిఐ పార్టీలు ఏఐటియుసి ఐఎన్ టియుసి కార్మిక సంఘాలు బలపరిచిన 28 వ వార్డు సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థి సోతుకు.ప్రవీణ్ కుమార్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, విద్యారంగ సమస్యల పై అలుపెరుగని పోరాటం,నిరుపేదల కోసం భూ పోరాటం,ప్రజా ఉద్యమాలు, సామాజిక సేవలు, ప్రతి సంవత్సరం 50 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య ను అందిస్తూ మీ ముందుకు వస్తున్న ప్రవీణ్ అన్నను గెలిపించి 28వ వార్డు అభివృద్ధి కోసం, 28వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, సింగరేణి కార్మికుల హక్కులను కాపాడడానికి,మీ అందరి కోసం పోరాటాలు చేయడానికి సరైన నాయకుడు నిరుద్యోగి నిత్యం పోరాటాలు తప్ప ఏమీ తెలియని యువ నాయకుడు ఎర్రజెండ ముద్దుబిడ్డ ప్రవీణ్ అన్నను గెలిపించండి. అని వారు అన్నారు

# కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయండి కన్నం యుగదీశ్వర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 4వార్డ్ బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగదీశ్వర్ యుగేందర్ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించి భూపాలపల్లి మున్సిపాలిటీ పంపియండి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను నాలుగో వార్డు పక్కకు వారం సంతను తీసుకువస్తాను ప్రతి వార్డుకు ఒక బోరు వేసి నీటి సౌకర్యం కల్పిస్తాను కాలనీ సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కోహిర్ లో మునిసిపల్ ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించిన

- రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారొద్దీన్
- మాజీ మంత్రివర్యులు డా॥ఏ. చంద్రశేఖర్
- రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ పట్టణ కేంద్రంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచారానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర మంత్రివర్యులు మహమ్మద్ అజారొద్దీన్ మాజీ మంత్రివర్యులు డా॥చంద్రశేఖర్, మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన కోహిర్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి, అన్ని వార్డులను కైవసం చేసుకొని కాంగ్రెస్ విజయ దుందుభిని కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, పట్టణ అధ్యక్షులు శంషీర్ తదితరులు పాల్గొన్నారు...

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అందజేసిన ఎస్సై



**చిట్యాల, నేటిధాత్రి:** ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు తిరిగి అందజేయడంలో చిట్యాల పోలీసులు మరోసారి విజయం సాధించారు. గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రావణ్ కుమార్ రికవరీ చేసిన నాలుగు మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే వివిధ గ్రామాలకు చెందిన బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు గతంలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సి ఈ ఐ ఆర్ పోర్టల్ కానిస్టేబుల్ లాల్ సింగ్, ఆ ఫోన్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ట్రాక్ చేశారు. రికవరీ అయిన ఫోన్ల వివరాలు ఇలా ఉన్నాయి. సర్వ శరత్ కుమార్ (నవాబుపేట): వివో వ్ ప్రో (ఆగస్టు 2024లో పోగొట్టుకున్నారు) అనుప మహేష్ (నవాబుపేట): రెడ్మీ నోట్ 12 ప్రో దువ్వల ప్రవీణ్ (నవాబుపేట): ఒప్పో మొబైల్ మేకల గణేష్ (శాంతినగర్): ఒప్పో మొబైల్ ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే ఆలస్యం చేయకుండా పోలీస్ స్టేషన్‌లో లేదా ఈ ఐ ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీతో మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఎవరికైనా ఇతరుల మొబైల్ ఫోన్లు దొరికితే వెంటనే పోలీసులకు అప్పగించాలని, వాటిని అక్రమంగా వినియోగించడం నేరమని హెచ్చరించారు. తమ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఎస్సై మరియు కానిస్టేబుల్ లాల్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి విజ్ఞాన ప్రశ్నావళి (క్విజ్) పోటీలు

- మండల విద్యాధికారి వినయ్ కుమార్




**చందుర్తి, నేటిధాత్రి:** జాతీయ విజ్ఞాన దినోత్సవం (టీఎస్‌జీఆర్) సందర్భంగా చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు విజ్ఞాన ప్రశ్నావళి (క్విజ్) పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, జిజ్ఞాసను మరియు పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పోటీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి పోటీలు: ఈ నెల 17-02-2026న మండలంలోని అన్ని పాఠశాల సముదాయాల (జిల్లా పరిషత్) పరిధిలో 3, 4 మరియు 5వ తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించబడతాయి. మండల స్థాయి పోటీలు: కాంప్లెక్స్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 25-02-2026న మండల స్థాయిలో తుది పోటీలు నిర్వహిస్తారు. ఈ విజ్ఞాన ప్రశ్నావళి పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం మరియు విజేతలకు జ్ఞాపికలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

## మహిళా న్యాయవాది హత్యను ఖండించిన వరంగల్ హన్మకొండ న్యాయవాద సంఘాలు

- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన న్యాయవాదులు





**వరంగల్, నేటిధాత్రి:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ శివారులో మహిళా న్యాయవాది స్వప్న దారుణ హత్యకు నిరసనగా వరంగల్ మరియు హన్మకొండ బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి గేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమం వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సి.ఎచ్ రమేష్, ప్రధాన కార్యదర్శి కె.రవి వరంగల్ వైస్ ప్రెసిడెంట్ జైపాల్, మహిళా కార్యదర్శి శేషరేఖ మరియు ఇరు బార్ అసోసియేషన్ల కమిటీ మెంబర్స్ మరియు సీనియర్ న్యాయవాదులు సహోదర్ రెడ్డి, డి.జనార్దన్, ఇ.ఆనంద్ మోహన్, అనిల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మరియు ఇతర సీనియర్ జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా లో నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, మున్సిపాలిటీలోని 16 స్థానాలను కైవసం చేసుకుంటామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్, స్థానిక అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కోహిర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసి, అన్ని వార్డులను కైవసం చేసుకొని కాంగ్రెస్ విజయ దుందుభిని కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీకి భారీగా తరలివచ్చి ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, పట్టణ అధ్యక్షులు శంషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..



- బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు జుంజుపల్లి శశి కుమార్, మంద వేణుగోపాల్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని, మునిసిపాలిటీ అభివృద్ధికి సైతం పాటు పడతామని బీఆర్ఎస్, సిపిఐ పార్టీ లు బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జుంజుపల్లి శశి కుమార్, 20 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మంద వేణుగోపాల్ లు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రగతి కాలనీ, నాగార్జున కాలనీ, ఆర్కే ఫోర్ గడ్డ ఏరియాలలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదంటూ గడపగడపకు తిరుగుతూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో మునిసిపాలిటీ అభివృద్ధి జరగడంలేదని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మునిసిపాలిటీ పీఠంపై గులాబీ జెండా ఎగరవేస్తామని అభివృద్ధి చేసి చూపిస్తామని కౌన్సిలర్ అభ్యర్థులు జుంజుపల్లి శశి కుమార్, మంద వేణుగోపాల్ లు అంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవి, మాజీ కౌన్సిలర్ రేవెళ్లి ఓదెలు, సూరిబాబు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు

**మెట్‌పల్లి, నేటిధాత్రి:** పట్టణం లోని 20 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం రోజున 20 వ వార్డులో జోరుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాసుల ప్రవీణ్ ప్రచారం కొనసాగింది. ప్రచారానికి నర్సింగరావు, ఆకుల లింగారెడ్డి ప్రచారంలో పాల్గొని అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి అన్ని విధాల లబ్ధి పొందాలని మధ్యతరగతి కుటుంబానికి తోడుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు వారితోపాటు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ

## 26వ వార్డులో కొత్త రాజకీయ సంప్రదాయం



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మెట్‌పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో ఎన్నికల వాతావరణం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 26వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఏకమేని గణేష్ ప్రజలకు నేరుగా జవాబుదారితనం చూపిస్తూ, బాండ్ పేపర్‌పై స్పష్టమైన హామీలతో ముందుకొచ్చారు. భారత ప్రభుత్వం జారీ చేసిన నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు ప్రకటించిన ఈ హామీ పత్రం ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో గెలిచిన అనంతరం 26వ వార్డు అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుంటానని ఈ హామీ పత్రంలో స్పష్టం చేశారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమం వంటి అంశాలపై కట్టుబడ్డమైన చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే తానే బాధ్యత వహిస్తానని స్పష్టంగా పేర్కొనడం విశేషం. ఇలాంటి బాండ్ పేపర్ హామీలు స్థానిక రాజకీయాల్లో అరుదుగా కనిపిస్తాయని, ఇది ప్రజల పట్ల అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. "మాటలకే పరిమితం కాకుండా రాతపూర్వక హామీ ఇవ్వడం ధైర్యమైన నిర్ణయం" అని వార్డు వాసులు పేర్కొంటున్నారు.

# విజయం సాధించి హామీలు అమలు చేస్తాం మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:** మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎన్నికల లో విజయం సాధించి పెండింగ్లో ఉన్న హామీలను అమలు చేయడంతో పాటు మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు అన్నారు గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఏనిమిదో వార్డులో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు అనంతరంఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 24 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు రెండు సంవత్సరాల పరిధిలోని మున్సిపాలిటీలో 100 కోట్ల అభివృద్ధి పనులను చేసుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు అభ్యర్థి బాదం రమేష్, పదో వార్డు మాజీ కౌన్సిలర్ బాదం సునీత మార్కెట్ చైర్మన్ రమణారావు మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మహేశ్వరం రూపురేఖలు మార్పిస్తా..



- జోరుగా ఇంటింట ప్రచారం..విద్యావంతురాలకు స్వాగతం పలికిన ప్రజలు
- 14 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జుల భవాని భాస్కర్ రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట రూరల్ మండలం నుండి మహేశ్వరం గ్రామాన్ని నర్సంపేట మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంగా ఉన్న మహేశ్వరం రూపురేఖలను మార్పి మోడల్ మహేశ్వరంగా అభివృద్ధి చేయిస్తానని 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతురాలు గుజ్జుల భవాని భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుజ్జుల భవాని భాస్కర్ రెడ్డి ఇంటింట ప్రచారం చేపట్టగా అవార్డు ప్రజలు స్వాగతాలు పలికారు. ఈ నేపథ్యంలో వార్డు ప్రజలు ఆమెకు మద్దతు పలుకుతూ ప్రచారంలో పాల్గొన్నారు. సందర్భంగా భవాని మాట్లాడుతూ తమ కుటుంబం రాజకీయ కుటుంబం నేపథ్యంలో వారి సూచనలతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మహేశ్వరం గ్రామంలోని ప్రధాన రహదారులు అంతర్గత రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలు చేపట్టి గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఆమె ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధి గుజ్జుల మాధవరెడ్డి పర్వతమ్మ, మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు వాసులు పాల్గొన్నారు.

# సృజన సుమంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 3వ వార్డులో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ ను కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ వార్డ్ అభివృద్ధికి మరొక్క అవకాశం ఇవ్వండి



- పదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పనాస రాజయ్య

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డ్ కుర్మపల్లి, రిటైర్డ్ ఎంప్లాయీస్ కాలనీ ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పనాస రాజయ్య ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. పదవ వార్డు ప్రజలు మరొక అవకాశం ఇస్తే కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో మునిసిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి మునిసిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకునేలా ఓటర్లు తీర్పును ఇవ్వాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. స్థానికంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఉన్నారని, మునిసిపాలిటీ అభివృద్ధిలో నన్ను భాగస్వామ్యం చేసేలా ఓటర్లు తీర్పు ఇవ్వాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలోని ప్రధాన సమస్యల్ని పరిష్కరించాలి




**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండలం లోని ప్రధాన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని నవ చైతన్య యువజన సంఘం నాయకులు కుందుకూరి సంతోష్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిసి వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పోస్టుమార్టం మార్చురీ ఏర్పాటు చేయాలని స్టాఫ్ నర్స్ లను కేటాయించాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని మహిళా డాక్టరు నియమించాలని స్కానింగ్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉందని శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ వినయ్ వినయ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులే వివిపిలు ..

▸▸మహాశివరాత్రి పర్వదినం జాతర పై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్
▸▸బీరంగూడ గుట్ట పైన 24 గంటల్లోగా అక్రమణలు తొలగించండి.. ▸▸భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు..
▸▸3 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం... ▸▸ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపు మరోసారి సమీక్ష
▸▸మూడు రోజులపాటు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్.. ▸▸అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి..



**పఠాన్ చేరు, నేటిధాత్రి:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న మహా జాతర సందర్భంగా సామాన్య భక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ.. ప్రణాళికా ప్రకారం నిర్దేశించిన పనులను పూర్తి చేసి విజయవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న జాతర సందర్భంగా గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష



సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుండి 18వ తేదీ వరకు శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. శివరాత్రి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు లక్షల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐదు రోజులపాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఈవో శశిధర్మం ఆదేశించారు. నిరంతర నిఘా కోసం 50 కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు రద్దీ నివారణకు ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. దేవాలయం ఆవరణలో గల కబ్జాలను 24 గంటల్లోగా తొలగించాలని ఎమ్మార్వో వెంకటేష్ ను ఆదేశించారు. ఇదే అంశంపై గతంలోనూ తెలపడం జరిగిందని.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దర్శనాల అంశంలో వీఐపీల పేరుతో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని.. భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ఏర్పాట్లపైన ఈనెల 12వ తేదీన మరో మారు సమీక్ష సమావేశం నిర్వహించనున్నామని.. అప్పటి లోపు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగిశెట్టి పద్మ ప్రసాద్ డోర్ టు డోర్ ప్రచారం

▸▸10వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి నాగిశెట్టి పద్మా ప్రసాద్..... ▸▸గతం కంటే మరింత మెరుగుపరుస్తా..

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ 10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్, ఎక్స్ జెపిటిసి చైర్మన్ ఆకుల శ్రీనివాస్ వరంగల్ క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ప్రచారానికి విశేష బలాన్ని చేకూర్చారు. వార్డులోని వివిధ వీధుల్లో ఎన్నికల ప్రచారం చేపట్టగా వార్డు ప్రజలు వారిని ఆదరించారు. ఈ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రతి గల్లీ, ప్రతి వీధిలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినా ప్రజలు ప్రచారంలో పాల్గొన్నారు. గతంలో పద్మా ప్రసాద్ చేసిన సేవలకే మా ఓటు అంటూ మద్దతు ప్రకటించారు. గత పదేళ్లుగా వార్డులో జరిగిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని ప్రజలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పద్మా ప్రసాద్ మాట్లాడుతూ తాము కౌన్సిలర్గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. 45--50 సంవత్సరాల క్రితం నిర్మితమైన కాలనీలకు కూడా తొలిసారి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామని, గత పాలకులు ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేసిన ప్రాంతాలకు తమ హయాంలో అభివృద్ధి తీసుకొచ్చామని చెప్పారు. తాను ఒక సాధారణ, ఆర్థికంగా బలహీన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ప్రజల కష్టాలు బాగా తెలుసని, అందుకే ప్రతి ఇంటికి, ప్రతి లైన్ రోడ్డు రావాలనే





లక్ష్యంతో పనిచేశానని పేర్కొన్నారు. పోచమ్మవీధి పరిధిలోని ప్రతి కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు అందించగలిగామని గుర్తుచేశారు. అదేవిధంగా పోచమ్మ ఆలయం ఎదురుగా మినీ ఫంక్షన్ హాల్ / కమ్యూనిటీ హాల్ కోసం ప్రత్యేక నిధులు తెచ్చిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఐబీ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న కాలువ కట్టపై రోడ్డు వేయించేందుకు ఎమ్మెల్యే స్థాయి వరకు పోరాడి అనుమతులు సాధించిన విషయాన్ని కూడా వివరించారు. గత పదేళ్ల పాలనలో ఒక్క రూపాయి అవినీతిముద్ర లేకుండా సేవ చేశాను. ఎన్నో ఇళ్లు కొత్తగా నిర్మించబడ్డాయి. కానీ ఎవరికీ అన్యాయం జరగలేదు. ఇది ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యమైంది అని పద్మా ప్రసాద్ అన్నారు. వార్డు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగితే, రాబోయే కాలంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కంటే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తాను. మిగిలిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాన ని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచారం బీఆర్ఎస్ గెలుపు దిశగా బలమైన సంకేతంగా మారిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రచారంలో పలువురు వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా పొదుపు భవన నిర్మాణానికి భూమి పూజ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో పొదుపు మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ. చేసిన గ్రామ సర్పంచ్. గడ్డం రచన మధుకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు గ్రామంలో మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని గ్రామ ప్రజలకు అభివృద్ధి చేయడమే లక్ష్యమని. తంగళ్ళపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని. గ్రామంలో గత పది సంవత్సరాల లో కానీ పనులు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మండలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి తెలియజేస్తూ. ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధిలో భాగంగా ఎప్పుడు అండగా ఉంటామని గ్రామ మహిళా పొదుపు సంఘాల అధ్యక్షురాలు. కూచన. రేఖ. యా. సామల లాస్య ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన మాట కు కట్టుబడి ఉన్నామని అభివృద్ధి చేయడమే లక్ష్యం అని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మాకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కి. ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. ప్రభుత్వంలో పనిచేస్తూ వీరి సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న మండలానికి భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి మండలంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల అధికారులు తంగళ్ళపల్లి .వీణా. లక్ష్మీనారాయణ.గ్రా=ూజు. మహేష్.ాూవీ. చంద్రయ్య. జీజు.రాజనర్సు. గూ. బండి లక్ష్మణ్. జజ. గ్రామపంచాయతీ కార్యదర్శి. గ్రామ ఉపసర్పంచ్ కొండ శ్రీకాంత్. వడ్డేపల్లి రామ. ముందాటి శారద. గౌడ లక్ష్మి. రాగుల రోజా. కొండ భరత్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి శ్యామ్. నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పూలే, అంబేద్కర్, సేవారత్న అవార్డుల దరఖాస్తు లకు ఆహ్వానం



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం చెల్పూర్ జెన్కో అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్, ఎ. పి. జె. అబ్దుల్ కలాం, సేవా రత్న, సాహిత్య రత్న, ఉత్తమ సర్పంచ్, విద్యారత్న, ఉమెన్ లీడర్ షిప్ అవార్డుల స్వీకరణకు గాను బహుజన సాహిత్య అకాడమి ( బి ఎస్ ఏ ) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ వారు ఆహ్వానిస్తున్నారు. .ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు.. 2026, మార్చి 15 వ తేదీన తిరుపతి లో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేసారు. ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో మార్నింగ్ సెషన్ లో సౌత్ ఇండియాలో ఎస్.సి, ఎస్. టి, బి. సి అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు. ఆఫ్టర్ నూన్ సెషన్ లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును. ఈ అవార్డులకు ఎస్. సి, ఎస్. టి, బి. సి మైనారిటీలతో పాటుగా పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా ధరఖాస్తు చేయవచ్చును, అదే విధంగా ప్రజా ఉద్యమ కారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థల వారు ఈ ధరఖాస్తు కు అర్హులు అవుతారు. ఈ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వ్యవహరిస్తుంగా అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులుగా బొమ్మకంటి రాజేందర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు దరఖాస్తు చేయదలిచినవారు న్యూ శ్రీ ఫ్లెక్స్ ప్రింటింగ్ హన్మకొండ చౌరస్తా 9989949653 సంప్రదించగలరు

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ మున్సిపల్ ఎన్నికల వార్డ్ 16 నుండి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముస్కాన్ ఫిర్దౌస్ లను బి ఆర్ యస్ పార్టీ మోసం మోసం చేసిందన్నారు. కోహిర్ పట్టణానికి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ, నాకు పార్టీ టికెట్ ఇవ్వలేదు. అందుకే నేను స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను నా సొంతంగా వార్డ్ నెంబర్ 16 ప్రజలకు ఓటర్లకు నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే నేను మీ ప్రతి సమస్యలను తీరుస్తానని విద్యుత్ దీపాలు మురికి కాలువలు త్రాగునీటి పరిష్కారం పనులను ఎన్నికల మరుసటి ఉదయంలోపే నేను తప్పకుండా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కాబట్టి, దయచేసి వార్డ్ 16 ఓటర్లను నన్ను ఓటు వేసి భారీ మెజారిటీతో మీ ఆశీర్వాదాలను అందించాలని వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను. నేను 24 గంటలూ మీ వార్డులోనే అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.

## హన్మకొండలో మొదలుపెట్టిన మేడారం జాతర హుండీల లెక్కింపు

**హన్మకొండ, నేటిధాత్రి:** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ముగిసిన తర్వాత భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించే ప్రక్రియ హన్మకొండ బాలసముద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రారంభమైంది. దేవాదాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ లెక్కింపు జరుగుతుంది. సిసి కెమెరాల నిఘాలో, పోలీసుల పహారా మధ్య ఈ ప్రక్రియ కొనసాగుతుంది. లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. జాతర ప్రాంగణంలో, గద్దెల వద్ద ఉంచిన వందలాది హుండీలను భారీ వాహనాల్లో మేడారం నుండి హన్మకొండకు తరలించారు. మేడారం అటవీ ప్రాంతం కావడం మరియు అక్కడ ఇంత భారీ మొత్తంలో నగదును లెక్కించడానికి సరిపడా వసతులు, భద్రత కష్టం కాబట్టి, ప్రతి ఏటా హన్మకొండలోని టీటీడీ మండపాన్నే లెక్కింపు కేంద్రంగా ఎంచుకుంటారు. భక్తులు కేవలం నగదు మాత్రమే కాకుండా బంగారం, వెండి వస్తువులను కూడా హుండీల్లో సమర్పిస్తారు. మొదటి రోజే దాదాపుగా 2 కోట్ల కి పైగా ఆదాయం సమకూరినట్లు అధికారులు చెప్తున్నారు. ఈ లెక్కింపు పూర్తి కావడానికి సాధారణంగా ఒక వారం నుండి 15 రోజుల సమయం పడుతుందని అధికారులు అంటున్నారు.

# కాంగ్రెస్ వినూత్న ప్రచారం..

▸▸4 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా కదిలిన మహిళలు..
▸▸ఇందిరమ్మ చీరలు ధరించి కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం..



**పఠాన్చేరు, నేటిధాత్రి:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినూత్న ప్రచారం నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 4 వ వార్డు పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా మహిళ లోకం కదిలింది. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను ధరించి మహిళలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవిత ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారం లో వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహ లక్ష్మీ పథకం ద్వారా ప్రతి పేదోడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు మహిళలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తూ మహిళల



సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చేయూత ను గుర్తు చేశారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును గమనించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

▸▸ఇంద్రేశం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం...
▸▸కాంగ్రెస్ లో చేరిన పలు పార్టీల నాయకులు..
▸▸నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్.. ▸▸ప్రచారం ప్రారంభించిన



**పఠాన్చేరు, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కలిసి కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఇంద్రేశం మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇద్దరు నేతలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిదిలో వార్డు నంబర్ 15 బచ్చుగుడా లో కాంగ్రెస్ అభ్యర్థి సరితను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇంద్రేశం మున్సిపాలిటీకి రూ. 15 కోట్ల ప్రత్యేక నిధులను అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఆ నిధులతో ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ పనులు ప్రారంభిస్తామని వివరించారు. అధికారంలో ఉన్న పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చెయ్యి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి, 40 మంది తదితరులు కాంగ్రెస్ లో చేరారు. వారికి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీవారి ప్రసాదంపై రాజకీయ కుట్రలు ఆపాలి తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతీసేలా తెలుగుదేశం పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. తిరుమలను రాజకీయ రణక్షేత్రంగా మార్చడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వివాదంలో ఉన్న భోలే బాబా డైరీ, ప్రీమియర్ డైరీ వంటి సంస్థలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం నుంచే నెయ్యి సరఫరా చేస్తున్నాయని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, కొందరు సరఫరాదారుల సిండికేట్ను అరికట్టి, పారదర్శకమైన టెండర్ విధానం ద్వారా అందరికీ సమాన అవకాశం కల్పించామని వివరించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యతపై అనుమానం వచ్చిన వెంటనే అప్పటి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి బాధ్యతాయుతంగా స్పందించి, ఆ నమూనాలను మైసూర్ లోని సిఎఫ్టిఆర్ఐ కి పంపారని, నాణ్యత లేని సంస్థలను బ్లాక్ లిస్ట్లో పెట్టడం జరిగిందని తెలిపారు. కానీ నేడు టిడిపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ఆ నివేదికలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సీబీఐ చార్జ్ షీట్ లోనే స్పష్టంగా ఉందని, అయినా వైఎస్సార్సీపీపై బురద చల్లడమే లక్ష్యంగా టిడిపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఎంపీ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి "డైవర్షన్ పాలిటిక్స్ "కు తెరలేపారని ఆయన ధ్వజమెత్తారు. వై.వి. సుబ్బారెడ్డి దేవునిపై భక్తిశ్రద్ధలతో దేశవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా ఆలయాలను నిర్మించి హిందూ ధర్మ ప్రచారానికి కృషి చేశారని, అలాంటి వారిపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వారికి ఆ స్వామివారే తగిన బుద్ధి చెబుతారని ఎంపీ గురుమూర్తి హెచ్చరించారు.

# జగన్ కు కులాన్ని తాకట్టు పెట్టొద్దు



▸▸టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి...

**తిరుపతి, నేటిధాత్రి:** జగన్మోహన్ రెడ్డి గుంటూరు పర్యటనలో భాగంగా కూటమి ప్రభుత్వంలో జంగిల్ రాజ్యం నడుస్తుందన్నదని అవాస్తవమని, సింగిల్ రాజ్యం అంటే గతంలో మీ పాలనలో మాస్కులు అడిగిన సుధాకర్ రెడ్డిని ఏ విధంగా హింసించారో, డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేసిన, గొడ్డలిపోటుకు బలి అయిన మీ చిన్నాన్న, జంగిల్ రాజ్యం అంటే అది అని గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోరూరు బాలసుబ్రమణ్యం చెప్పారు. వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి కాపు కులం గుర్తుకు వస్తుందన్నారు. కాపు కులాన్ని జగన్ కు తాకట్టు పెట్టొద్దని వైసిపి లోని కాపులకు సూచించారు. జోగి రమేష్ కి చంద్రబాబు నాయుడు ఇంటిపైకి దాడికి వెళ్లి నప్పుడు జగన్ అప్పుడు ఎందుకు చెప్పలేదు రమేష్ నీతివంతుడు, ఆదర్శవంతుడని అన్నారు. దేవుడు జోలికి వస్తే ప్రజలే శిక్షి స్తారని, సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని కొనియాడారు . చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారన్నారు. ప్రజలు అందరూ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక గొంతు నొప్పి సాకుతో వెళ్లిపోయాడని, సమాధానం చెప్పలేని వ్యక్తి పరామర్శకు రావడం ఏంటని అన్నారు. గతంలో వచ్చిన 11 సీట్ల కన్నా జీరో స్థానాలకి పడిపోయిన ఆశ్చర్యం లేదని, ప్రజలకు మేలు చేసే దాంట్లో శ్రద్ధ చూపాలని, నోటి దూలతో బూతులు మాట్లాడిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటి చంద్ర, తిరుపతి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పూర్తి విశ్వనాథం, 17వ వార్డు హేమావతి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు..

# విటమిన్ బి12 లోపిస్తే ఏయే ఆహారాలను తినాలి..?




మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీన్నే సయానో కోబాలమైన్ లేదా కోబాలమైన్ అని పిలుస్తారు. మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇవి కొందరిలో పలు లక్షణాలను కలగజేస్తాయి. విటమిన్ బి12 లోపం వల్ల కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ఒక్కొక్కరిలో వేర్వేరుగా ఉంటాయి. విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఎందుకు వస్తుంది..?

విటమిన్ బి12 మనకు అధికంగా మాంసం లేదా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. అందువల్ల మాంసాహారాల్లో ఈ సమస్య కనిపించడం అరుదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉంటే అలాంటి వారి శరీరం విటమిన్ బి12 ను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో కూడా ఈ విటమిన్ లోపం ఏర్పడుంది. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. విటమిన్ బి12 లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు ఉంటుంది లేదా సూదుల్తో గుచ్చినట్లు ఉంటుంది.

### ఎవరికి ఎంత కావాలి..?

విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో కొందరికి చర్మం పాలిపోయి లేదా పసుపు రంగులో కనిపిస్తుంది. నాలుక వాపులకు గురై ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. ఆకలి అనిపించదు. ఏ ఆహారం తినాలనిపించదు. బరువు తగ్గుతారు. ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. శ్వాస తీసుకోవడంలో సమస్యగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. గర్భిణీలకు రోజుకు 2.6 మైక్రోగ్రాముల మేర ఈ విటమిన్ కావాలి. పాలిచ్చే తల్లులు రోజుకు 2.8 మైక్రోగ్రాముల విటమిన్ బి12ను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారికి వైద్యులు మందులను ఇస్తుంటారు. విటమిన్ బి12 ట్యాబ్లెట్లను డాక్టర్ సలహా మేరకు వేసుకుంటే ఈ లోపం తగ్గుతుంది. సాధారణంగా 500 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ట్యాబ్లెట్‌ను మింగితే అందులో శరీరం కేవలం 10 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ను మాత్రమే శోషించుకుంటుంది.

### ఈ ఆహారాల్లో..

విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ వీటిని తినండి..!

## కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు



ప్రస్తుత తరుణంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకుపోవడం కారణంగా గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి చనిపోతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయని తెలియడం లేదు. దీంతో ముప్పు ఏర్పడుతోంది. కనుక ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా కనీసం ఏడాదికి ఒకసారి అయినా సరే లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకుని కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉందీ లేనిదీ సులభంగా గుర్తించవచ్చని, కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చని, దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని చెబుతున్నారు. అయితే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఓట్స్..

కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. కనుక ఓట్స్‌ను తిన్నప్పుడు ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌కు అతుక్కుపోతుంది. అనంతరం వ్యర్థం రూపంలో బయటకు వస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఓట్స్‌ను కొందరు రోజూ ఉదయం పాలతో కలిపి తింటారు. లేదా ఓట్‌మీల్, ఉప్మా లాగా ఓట్స్‌ను తయారు చేసి తినవచ్చు. ఓట్స్ లాగే బార్లీ గింజలు కూడా మేలు చేస్తాయి. వీటిల్లోనూ బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బార్లీ గింజలను ఉడకబెట్టి తినవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ తాగవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలను తినడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక రోజూ వీటిని గుప్పెడు మోతాదులో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది.

### చేపలు..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు, గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. తరచూ చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. శనగలు, పప్పు దినుసులు, కిడ్నీ బీన్స్ వంటి వాటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తింటే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ పప్పు దినుసులను రోజూ కూరల్లో వేసి తినవచ్చు. లేదా నేరుగా ఉడకబెట్టి తినవచ్చు.

### పండ్లు..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లు, బెర్రీలు, సిట్రస్ జాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బెండకాయలు, వంకాయలు వంటి కూరగాయలు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని కూడా తరచూ తినాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

# ఇది.. పిచ్చి మొక్క అనుకుంటే పొరపాటు పడినట్లే..!



మన చుట్టూ పరిసరాల్లో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. వాటిని చూస్తే చాలా మంది పిచ్చి మొక్కలని అనుకుంటారు. అయితే అవి అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి అవగాహన లేదు. ఇప్పుడు చెప్పబోయే మొక్క కూడా అలాంటిదే. అదే వాము మొక్క. చూసేందుకు ఇది పిచ్చి మొక్కలా ఉంటుంది. కానీ ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అద్భుతమైన లాభాలను అందిస్తుంది. వాము మొక్క ఆకులు వాము వాసననే కలిగి ఉంటాయి. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వాము మొక్క పలు వ్యాధులను నయం చేస్తుందని వారు అంటున్నారు.

జీర్ణ, శ్వాసకోశ సమస్యలకు..

వాము మొక్క ఆకులు జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే పలు సమ్మేళనాలు మన జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీంతో జీర్ణశక్తి మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. వాము ఆకుల నీళ్లను తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోవడంతోపాటు కడుపు నొప్పి తగ్గుతుంది. తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలోనూ ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. దగ్గు, జలుబు, ఇతర శ్వాస సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారి గాలి సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆస్తమా, బ్రాంకైటిస్ ఉన్నవారికి సైతం మేలు జరుగుతుంది.

### రోగ నిరోధక శక్తికి..

వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వాము ఆకులను పేస్ట్‌లా చేసి చర్మంపై రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గజ్జి, తామర వంటి చర్మ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వాము ఆకుల్లో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చిన్నారులకు సైతం ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. ఆరోగ్యం మెరుగు పడుతుంది.

వాము ఆకులను నోట్లో వేసుకుని నమిలితే ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల నీళ్లను తాగుతుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ ఆకుల నీళ్లను సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. వాము ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. లేదా ఈ ఆకుల జ్యూస్‌ను కాస్త తీసి దాన్ని కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. చర్మంపై పూతగా ఉపయోగించవచ్చు. లేదా మీరు రోజూ చేసుకునే కూరల్లో, ఇతర వంటల్లోనూ వేయవచ్చు. ఇలా ఈ ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు.

# వర్షాకాలం.. ఈ కూరగాయలు తినే ముందు 100 సార్లు ఆలోచించండి..!



కూరగాయలు ప్రయోజనకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకుంటే, అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు. అయితే, వర్షాకాలంలో ఈ కూరగాయలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ కూరగాయల గురించి వారు హెచ్చరిస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

### కాలీఫ్లవర్

వర్షాకాలంలో కాలీఫ్లవర్ తినడం మంచిది కాదు, ఎందుకంటే తేమ కారణంగా బ్యాక్టీరియా, పురుగులు పెరిగే అవకాశం ఉంది. కాలీఫ్లవర్‌లో తేమ ఎక్కువగా ఉండటం వలన, అది త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కడుపు ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు.

### వంకాయ

వంకాయలలో కూడా టేప్‌వార్మ్ కనిపించే అవకాశం ఉంది. కోసేటప్పుడు పురుగులు కనిపిస్తే, మొత్తం వంకాయను పారవేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని పురుగులు వంట తర్వాత కూడా జీవించగలవు, వీటిని తింటే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దాని లార్వా మెదడులోకి ప్రవేశిస్తే, అది ప్రాణాంతక పరిణామాలను కలిగిస్తుంది.

### బీరకాయ

బీరకాయ వర్షాకాలంలో సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఫైబర్ పరంగా గొప్ప కూరగాయ. కానీ వర్షాకాలంలో ఇది కీటకాలతో ఉంటుంది. దానిలో ఉండే పురుగులు చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ పురుగులను తింటే, అవి శరీరంలోకి ప్రవేశించి మెదడుకు చేరుతాయి. ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

### క్యాబేజీ

క్యాబేజీ పొరల మధ్య టేప్‌వార్మ్‌లు దాక్కునే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ పురుగులు చాలా వేగంగా పెరుగుతాయి. వాటిని శుభ్రం చేసి సరిగ్గా ఉడికించకపోతే, వాటి గుడ్లు జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి శరీరం లోపలికి, మెదడులోకి కూడా చేరుతాయి. మీరు తినాలని అనుకుంటే క్యాబేజీని ఉపయోగించే ముందు నీటిలో మరిగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

### క్యాప్సికమ్

క్యాప్సికమ్ లోపలి భాగంలో టేప్‌వార్మ్‌లు ఉండవచ్చు. సరిగ్గా కడగకపోతే, టేప్‌వార్మ్ గుడ్లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి.

# మన పూర్వీకులు అరటి ఆకుల్లో ఎందుకు తినేవారో తెలుసా?



మన పూర్వీకుల్లో దాదాపు అందరూ అరటి ఆకుల్లోనే తినేవారు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ చాలా మంది అరటి ఆకులపైనే తినడానికి ఇష్టపడతారు. సాధారణంగా అయితే పండుగలు , శుభకార్యాలు, వివాహాలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో అరటి ఆకుల్లో భోజనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇది మన పూర్వీకుల నుండి వచ్చిన ఆచారం మాత్రమే కాదు, పర్యావరణానికి మేలు చేసే మంచి మార్గం కూడా. కానీ చాలా మందికి దీని ప్రయోజనాల గురించి తెలియదు. ఆయుర్వేదం ప్రకారం, అరటి ఆకులపై తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇంతకీ, అరటి ఆకుల్లో తింటే కలిగే లాభాలేంటి? ఎందుకు మంచిదో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

### రోగనిరోధక శక్తి పెరుగుదల

అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు, ఇతర సహజ పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేడి ఆహారాన్ని అరటి ఆకులపై వడ్డించినపుడు.. ఆకులోని ఈ పోషకాలు తేలికగా ఆహారంతో కలిసిపోయి ప్రత్యేక రుచిని ఇవ్వడంతో పాటు శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి.

### ఆహార రుచిని పెంచుతుంది

మెత్తని అరటి ఆకుపై రుచికరమైన వేడి ఆహారాన్ని వడ్డించినప్పుడు ఒక ప్రత్యేకమైన సహజ వాసన వెలువడుతుంది. ఈ వాసన భోజనాన్ని మరింత రుచికరంగా చేస్తుంది.

### పర్యావరణ పరిరక్షణ

అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి. నూరుశాతం భూమిలో కరిగిపోతాయి. వీటిని పారవేసిన తర్వాత సహజంగా కుళ్ళిపోయి నేలకు ఎరువుగా మారుతాయి. ప్లాస్టిక్ లేదా ఇతర పదార్థాల మాదిరిగా ఇవి పర్యావరణానికి ఏ విధంగానూ హాని కలిగించవు.

### వేడి ఆహారం

అరటి ఆకుల్లో వేడి వంటకాలను వడ్డించినపుడు చీలిపోవు. వాటిపై ఉన్న సహజ మైనపు పొర ఆహారం అంటుకోకుండా నిరోధిస్తుంది. అదనంగా, వేడి కారణంగా ఎటువంటి హానికరమైన రసాయనాలు ఉత్పత్తి కావు.

### జీర్ణక్రియకు మంచిది

అరటి ఆకుల్లో తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఈ ఆచారం శరీరంలో సానుకూల శక్తిని, ఆరోగ్యాన్ని పెంచుతుంది.

అరటి ఆకుల్లో విటమిన్లు బి, సి, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిలో ప్రతిరోజూ భోజనం తినడం వల్ల మధుమేహం, అధిక బరువు, అజీర్ణం, ఆస్తమా వంటి సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# ఈ పువ్వు షుగర్ పేషెంట్లకు దివ్యౌషధం!



అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. కానీ అరటి పువ్వు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా? అవును. అరటి పువ్వు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇందులో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు, ఇది అనేక తీవ్రమైన వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి సహాయపడుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో దీనిని వివిధ వంటకాల రూపంలో తీసుకుంటారు. ఆయుర్వేదంలో దీనిని ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇన్ని ఉపయోగాలున్న ఈ పువ్వు ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిది? దీన్ని ఎందుకు తినాలో తెలుసుకోండి.

### డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్ రోగులకు అరటి పువ్వు ఒక దివ్య ఔషధం. ఇది చక్కెర స్థాయిలను తగ్గించి షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు ఈ పువ్వును క్రమం తప్పకుండా తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

### ఒత్తిడి, నిరాశ దూరం

అరటిపండ్లలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ–డిప్రెసెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి టెన్షన్ తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి భయాందోళనలు, నిరాశ ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నెగెటివ్ ఆలోచనల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతాయి.

### జీర్ణవ్యవస్థ సక్రియం

అరటి పువ్వు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కడుపు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచేందుకు దోహదం చేస్తుంది. కడుపు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు వంటి కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే.. అరటి పువ్వును క్రమం తప్పకుండా తినడం చాలా మంచిది.

### రక్తహీనత

ఇనుము అధికంగా ఉండే అరటి పువ్వు రక్తహీనతను నివారించడానికి ప్రభావవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు, రక్తహీనతకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండటానికి కూడా ఇది సహాయపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారు అరటి పువ్వును క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే మేలు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# గజ్వేల్ ఘనత చాటుదాం

## మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం

### మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు పిలుపు

### నువ్వు ముఖ్యమంత్రివా.. వీధి రౌడీవా : హరీష్

### గెలిచే దమ్ము లేకే అభ్యర్థులను ఎత్తుకెళ్తున్నారు







## తెలంగాణ జాతిపిత కేసీఆర్ అయితే.. రేవంత్ రెడ్డి బూతు పిత.

సిద్దిపేట, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు.
కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రధాత అని హరీష్‌రావు అన్నారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుంది..? ఆలోచించండి. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే..? ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా..? కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు.
'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు.
'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ.
200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. ఎవరికైనా వచ్చిందా..? ఫ్రీ బస్సు అని మగోళ్లకు డబుల్ టికెట్ కొట్టి, ఆడవాళ్లకు తిప్పలు పెట్టారు. పువ్వు గుర్తు వాళ్ళు ఎన్నడైనా ఒక్క రూపాయి పని చేశారా..? అక్షింతలు పంచడం తప్ప ఏమైనా చేశారా..? యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతంగా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా..? అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా..? కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా..? ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు.
'రేవంత్‌రెడ్డీ నువ్వు కేసీఆర్‌ని తిడతావా..? నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివిలేదు. దళితబంధు బంద్ పెట్టి రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నావు. మన తెలంగాణను కాపాడుకోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి. ఇప్పుడు గెలిచిన కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారు. రెండేళ్లలో వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే. ప్రజ్ఞాపూర్ గౌరవం నిలబడాలంటే బీఆర్ఎస్ గెలవాలి' అని చెప్పారు.



## అవినీతి పార్టీ బీఆర్ఎస్...

### కేసీఆర్ బిడ్డనే స్వయంగా చెబుతున్నది : మంత్రి వివేక్

మెదక్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని కేసీఆర్ బిడ్డ కవితనే చెబుతున్నదని కార్మికశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి వివేక్‌వెంకటస్వామి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ పేరిట రూ.65 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మెదక్, రామాయంపేట, నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర రూ. 8లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన రుద్దారని, వడ్డీలకే ప్రతీ నెల రూ. 5వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు.
ప్రజలకు ఏమీ చేయకపోయినా వారి పార్టీకి మాత్రం రూ. వేయి కోట్ల డిపాజిట్లు సేకరించారని, బీఆర్ఎస్ నేతలు కూడా ఒక్కొక్కరు రూ. వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ 20వేల ఎకరాల భూమిని ఆక్రమించారని విమర్శించారు. కేసీఆర్ ప్రజాధనాన్ని మూడు నియోజకవర్గాల్లోనే ఖర్చు చేశారని, కానీ తాము మాత్రం రాష్ట్రమంతటా సమానంగా అభివృద్ధి చేస్తునన్నామని చెప్పారు. పదేళ్లుగా డబుల్‌బెడ్‌రూం ఇళు ఇస్తామని ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మభ్య పెట్టిందని, తాము అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు.



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడుపాయలకు సీఎం రాలేదని.. తాము మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీసుకొచ్చి రూ. 35 కోట్లు నిధులు మంజూరు చేయించామని చెప్పారు. మెదక్ సీఎ?సఐ చర్చికి సీఎంను తీసుకొచ్చి రూ. 29.30 కోట్లు ఇప్పించామని గుర్తుచేశారు. రోహిత్‌రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఇప్పటి వరకు రూ.2వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్..

### నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్ , నేటిధాత్రి:
గ్రామాల అభివృద్ధికి కీలకంగా ఉపయోగపడే 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వుల మేరకు గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్ల నిధులను విడుదల చేసింది. ఇది రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఊరటనిచ్చే పరిణామంగా చెప్పుకోవచ్చు. ఎన్నికల ఆలస్యంగా జరగడంతో రెండేళ్లపాటు ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. 2024--25, 2025--26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ.. పలు కారణాలవల్ల గత రెండేళ్లుగా నిలిచిపోయాయి.
బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం, దానిపై వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ప్రధాన కారణమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాతే పెండింగ్ నిధులు విడుదల చేస్తామని స్పష్టంగా ప్రకటించింది. ఎన్నికలు లేని పరిస్థితిలో నిధుల విడుదల సాధ్యం కాదన్న కేంద్ర వైఖరి కారణంగా గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే కేంద్ర పెద్దలతో రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క పలు దఫాలు చర్చలు జరిపి నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. అయినప్పటికీ ఎన్నికలు పూర్తికాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే శాశ్వతంగా రద్దయ్యే ప్రమాదం ఉండటంతో సీతక్క ప్రక్రియను వేగవంతం చేశారు. పంచాయతీ ఎన్నికలు పూర్తికాగానే పెండింగ్ నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు.
ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి సుమారు రూ.3000 కోట్ల వరకు నిధులు రావాల్సి ఉంది. అందులో తొలి విడతగా రూ.259.36 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ రావడంతో పంచాయతీల్లో ఆశలు చిగురించాయి. మిగిలిన నిధులను కూడా దశలవారీగా విడుదల చేయాల్సి ఉంది.
తొలి విడత నిధుల విడుదలపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తంచేశారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అదే సమయంలో మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క కోరారు. గ్రామ స్వరాజ్యం బలోపేతం కావాలంటే గ్రామ పంచాయతీలకు సమయానికి నిధులు అందడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

### కల్తీ చేసినవారిని వదిలేది లేదు... ఇది దేవుడిపై దాడి : సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు.
వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు..
భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు చంద్రబాబు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. 'మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు.
'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని తప్పుబట్టారు సీఎం. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు.
తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు



ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు.
ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు.
మరోవైపు 2022లో సీఎఫ్‌టీఆర్ఐ రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు కి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

## ఇప్పటికే మోసపోయాం..మళ్లీమళ్లీ మోసపోవద్దు

### రాష్ట్రంలో అరాచక పాలన... ఇది కేసుల, పోలీసుల ప్రభుత్వం



సూర్యాపేట, నేటిధాత్రి:
పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు.
రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వల్లెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.ల్ణ'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్ఎస్ కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు.కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయిండ్రు. మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం' అని ధీమా వ్యక్తంచేశారు.

## బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

### ఎమ్మెల్యే బండ్ల తీరుపై బిఆర్ఎస్ శ్రేణుల విమర్శలు



గద్వాల, నేటిధాత్రి:
అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు.
ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

## సీఎం రేవంత్‌పై ఈసీకి జాగృతి ఫిర్యాదు

### ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం... ఇది స్పష్టమైన నియమావళి ఉల్లంఘన

హైదరాబాద్/నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజాధనం ఖర్చు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ లింగ్యా నాయక్‌కు ఫిర్యాదు లేఖను అందజేశారు.
ఈ సందర్భంగా జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మిర్యాలగూడలో ప్రభుత్వ కార్యక్రమం పేరుతో సభ ఏర్పాటు చేసి, అందులో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరడం ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. నిజంగా ఓట్లు కోరాలంటే పార్టీ పరంగా సమావేశాలు నిర్వహించుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎన్నికల ప్రచారం చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు.
ప్రజాధనాన్ని, అధికారాన్ని ముఖ్యమంత్రి యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గత సర్పంచ్ ఎన్నికల సమయంలోనూ ఇదే తరహా ఉల్లంఘనలు జరిగాయని, అప్పట్లో జాగృతి అధ్యక్షురాలు కవిత స్వయంగా ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తాజా ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల కమిషన్... సీఎస్‌కు లేఖ రాసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని జాగృతి నేతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఇకనైనా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షం మౌనంగా ఉన్నా జాగృతి మాత్రం ఈ అంశంపై ఊరుకోదని హెచ్చరించారు. జాగృతి సీనియర్ నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ముఖ్యమంత్రి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం చేయడం వల్ల ప్రజాస్వామ్యంపై నమ్మకం దెబ్బతింటోందన్నారు. ఎన్నికలు ప్రభుత్వ కనుసన్నుల్లో కాకుండా ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరగాలని డిమాండ్ చేశారు. మరో నాయకుడు నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ... ప్రజాపాలన పేరుతో ప్రజలను గాలికి వదిలేసి, ప్రభుత్వ సొమ్ముతో ఎన్నికల ప్రచారం చేస్తూ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని విమర్శించారు. ఈసారి మాత్రం చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ సీఎస్‌కు లేఖ రాస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజాధనం ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో జాగృతి సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, నరేందర్ యాదవ్, మరిపెల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999